# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




1986 TAX REFORM
LAWS : P. 27,28,29

[redacted]

Non-Profit
Org.
Bulk Rate
US Postage
[redacted]

NOVEMBER 1987

# We May Not Be Legendary Yet . . .
# But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

**WORLD CLASS APPLIANCE TODAY**

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

Specializing in transfer of residence.

మీ ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్ నిమిత్తం సరసమైన ధరలకు
**బాబు నరసయ్యను**
సంప్రదించండి.

## నవ్వుల పాలు!

ఆ అమ్మాయి వచ్చి రోజూ అక్కడ బస్సెక్కుతుంది. చదూకొంటుంది కాలేజీలో హోం సైన్స్. ఆ అమ్మాయి అలా రెండు సంవత్సరాలుగా అక్కడ ఆ బస్సు ఎక్కుతూనే వుంది.

కాని వారం రోజులుగా ఆ అమ్మాయి కంట్లోకి అతనొచ్చి పడ్డాడు.

అతను! నిజంగా బావుంటాడు. చాలా అందంగా వుంటాడు. చక్కగా నవ్వుతాడు. చాలా స్టైల్‌గా వుంటాడు.

గత రెండు సంవత్సరాలుగా అలా ఆ అమ్మాయిని ఎవరూ ఆకర్షించలేక పోయారు. చాలామంది చాలా రకాలుగా ప్రయత్నించి విఫలమయ్యారు గూడా!

అతనూ రోజూ అదే టైంకు అక్కడకు వస్తాడు. ఆ అమ్మాయి అక్కడ కనీసం పది నిమిషాలైనా నుంచోక తప్పదు. ఆ పది నిమిషాలూ ఆ అమ్మాయినే చూస్తాడు. కళ్ళు కళ్ళు కలుపుతాడు. చిన్నగా నవ్వుతాడు.

కళ్ళు కళ్ళు కలవగానే అమ్మాయి గుండె ఝల్లు మంటుంది. కాని తిర్గి నవ్వలేక పోతుంది, అదెంత ముందుకు పోతుందో అని-

కాని ఒక్కటి మటుకు నిజం! అతన్ని చూడందే ఆ అమ్మాయి వుండలేని విధంగా తయారైంది. బస్టాపుకు ఇంకా ముందుగానే రావటం! బస్సు వచ్చినా... నెక్స్టు బస్సుకు పోవటం! ఇలా! అతను ఇదంతా గమనిస్తూనే వున్నాడు. నవ్వుల వర్షం కురిపిస్తూనే వున్నాడు.

ఆ అమ్మాయి అతన్ని గురించి ఆలోచించింది. అతను అందమైనవాడు. ఆడవాళ్ళు కోరుకొనే అంశాలన్నీ - వున్నవాడు - డబ్బు వున్నవాడు - ఉద్యోగమున్నవాడు...స్కూటరూ...ఫోజుకలవాడు...ఇంకేం! ఓ మంచి రోజు చూసి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని ఆ 'మంచి' రోజుకై చూడసాగింది.

ఆ అమ్మాయికై గ్రీన్ సిగ్నలుకై - నవ్వి నవ్విన అతను వారం రోజులు గైరు హాజరయ్యాడు.

ఆ అమ్మాయి నిద్ర మానేసింది. భోజనం కూడా ఒక పూటే చేయసాగింది. 'ఏమైపోయాడు - తన ప్రేమను తెలుపుదామనుకొందే! తన సర్వస్వం అతనేనని చెప్తామనుకొందే!! తన రాజు... తన దైవం... తన స్వీట్ హార్ట్... అతనే... అతనే...' అని అందామనుకొందే... 'ఏమైనాడు... ఏమైనాడు...? మూడ్నెల్ల నుంచి తనను మరిపిస్తున్న వాడు ఏమైనాడు...?'

ఏమైపోయాడో అనుకొన్న నవ్వుల రాజు...ఒకనాడు ప్రత్యక్షమయ్యాడు!

ఎలాగా?

అతను అతని స్కూటర్‌పై, ముందు మూడేళ్ళ పిల్లవాడు, వెనక ఓ చేత్తో అతని నడుం - మరో చేత్తో మూడ్నెల్ల పాపాయితో - అతని హాఫ్ 'చింతలు లేని సంసారం' సినిమాకు పోతూ కన్పడ్డారు!

అంతే!

- ప్రషాదార్కె





GOLD LINES
(718) 507-1222
(718) 507-1523
MAIL ORDERS ACCEPTED
CLOSED TUESDAYS

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.

WE TRUST & RESPECT YOUR WORD WHY GO SOMEWHERE ELSE?

DO NOT SETTLE FOR LESS — BUY THE BEST

***37-08 74th Street, Jackson Heights, N.Y. 11372***


నిమ్మకాయ అతిగా పిండితే చేదు నిస్తుంది. ఏ పనైనా అతిగా చేస్తే దుష్ఫలితాలకు దారితీస్తుంది. —ఒరియా సామెత

* * *

మనిషి తన భావాలను సూటిగా చెప్పలేక పోయినప్పుడే కవిత్వం ద్వారా చెప్తాడు.

—బిర్బ

ఓ సుబ్బారావు రోజూ ఆఫీసుకువెళ్ళే సమయానికి దారిలో ఒక వ్యక్తి కనిపించి "గుడ్ మార్నింగ్ అప్పారావు గారూ!" అనేవారు.

ఇక భరించలేక ఒకరోజు సుబ్బారావు ఆ వ్యక్తితో "చూడండి! మీరెవరో కాని నా పేరు సుబ్బారావు—అప్పారావు మాత్రం కాదు" అని చెప్పాడు

మరునటిరోజు అదే వ్యక్తి మళ్ళీ ఎదురయి "గుడ్‌మార్నింగ్ అప్పారావుగారూ! నిన్న అచ్చం మీలాంటి వ్యక్తే కనిపించాడు. పేరు సుబ్బారావట" అన్నాడు వింతగా.

—కె. మదన్ మోహన్‌రావ్. విజయవాడ



# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి: 4 నవంబరు, '87 సంచిక: 11

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1986-1988**

President
Dr. Rama K. Jonnada
(201)267-1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718) 461-5113

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821-4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267-7424

Committee Chairpersons

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390-4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201) 264-7422

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886-4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297-7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445-6098



Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201)463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


## మా మాట:

మొన్న జరిగిన దీపావళి సందర్భములో నిర్వహింపబడిన కళాప్రదర్శన ఎంతో బాగుంది. కృష్ణ వేమూరి తదితరులు ఎంతో కష్టపడి కళా ప్రదర్శనను నిర్వహించడమే కాక, ఒక మంచి "కళావాహిని" అనే ప్రత్యేక సంచికను ప్రచురించడము ముదావహమైన విషయము. సాంస్కృతిక కార్యక్రమములో పెక్కుమంది పిల్లలు కూడా పాల్గొన్నారు. ఆనాడు విచ్చేసిన శ్రీ ఆచార్య సర్వేశ్వరశాస్త్రి గారు మాట్లాడుతూ హిందూదేశములో ప్రజాస్వామ్యము పట్టణములవరకే పరిమితమయి గ్రామీణులలో వ్యాప్తి చెందలేదు కాబట్టి వారికి రాజకీయ విద్యను నేర్పాలన్నారు. ఇదే విషయము అక్టోబరు 25న జరిగిన ఒక సభలో మాట్లాడుతూ త్రిజో పెరియన్ (Chair person, Equal opportunity Commission United states) గారు కూడా అమెరికాలో వున్న భారతీయులలో కూడా ఈ రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి కావలసిన విద్యనే ఏర్పాటు చేయాలన్నారు. అంటే మనందరికీ ఈ దేశపు రాజకీయములను, Political Process అర్థం చేసుకోవలసిన అవసరం వుందన్న మాట. మన ఇంటిని మనమే చక్కబెట్టుకోవాలి. వేరే వాళ్ళెవరూ చేయరు. తగిన కృషి కావాలి.

మొన్నటి దీపావళి కార్యక్రమము ఈ Board of Trustees నిర్వహించిన ఆఖరు కార్యక్రమము.

మన శ్రేయోభిలాషులు శ్రీ పి.వి. రమణయ్య రాజా గారి షష్టిపూర్తి ఉత్సవానికి అభినందనలను మా అందరి తరఫున తెలుపుతున్నాను.

ఇట్లు
రామకృష్ణ జొన్నాడ
(RR)

## విషయ సూచిక: INDEX:


1. నవ్వుల పాలు .. కథ ... ప్రసాదరెడ్డి ........ 3
2. మా మాట ........ 4
3. వార్తలు ........ 5
4. తమస్సులు తరిమిన దీపావళి .. కవిత .. దుర్గా నాగేశ్వరరావు మిట్టింటి ........ 6
5. కొత్త విజయాలు ... కవిత ... ఆరుద్ర ........ 6
6. బందీలు .. పాటకథ ... వారణాసి ప్రసాదరావు ........ 7,8,9
7. ANSWER TO QUESTION of the month ........ 9
8. గళ్ళ నుడికట్టు .. బంగారు సరోజినీదేవి ........ 10
9. 20 QUESTIONS ........ 11
10. స్త్రీల వైరాగ్యం .. పాటకథ .. జ్యోతిర్మయి ........ 12,13
11. జీవితకోణాలు .. కవిత ... ఇందిర ........ 13
12. దీపావళి కార్యక్రమం ........ 14
13. Art Exhibition Details ........ 15, 16, 17
14. తరాల అంతరం .. నండివాడ ప్రతిభాబాయి ........ 18,19
15. వ్రతం చెడ్డా .... వి. సోమసుందర రావు ........ 19
16. Matrimonial ........ 20
17. వంటలు - పిండి వంటలు ... బంగారు సరోజినీదేవి ........ 20
18. సుందరకాండము .. ఉషశ్రీ ........ 21,22,23
19. త్యాగరాజ కృతి ... కొల్లూరి సత్య శివరామప్రసాద్ ........ 23
20. ఎక్కడ వదిలేయమన్నారో .. పాటకథ .. మల్లాదిలక్ష్మి ........ 24,25
21. రససిద్ధి ... కథ ... శివప్రసాద్ ........ 25
22. భారతంలో ఉపకథలు .. ప్రయాగ రామకృష్ణ ........ 26
23. TAXES ... Dama Venkaiah ........ 27,28,29
24. శ్రీకృష్ణలీలలు ... భరణం సీత ........ 30
25. Hindu Religion ... Venkat N. Kanumalla ... 31
26. ANSWER TO 20 Questions ........ 32
27. PENPAL FORM ........ 33



ADVERTISERS: 1.Ali Enterprises 9, 2.ATIF 2 3.B&A Securities 4.Bankof Baroda 15; 5,Bank of India 18; 6.Century21 19 7.Coral & Jade 28; 8.Dama-5; 9.DataGuru X; 10.Delhi Palace 8; 11.Foster Labs X; 12.India Bazaar 27; 13. Jewels India; 3; 14.Kamala Enterprises 23; 15.Kasthuri Potharaj 6; 16.Krishna Vempaty 17; 17.Lakshmi Palace 3 18.lakshmi Vadapalli 19; 19.Madras Sari Center 29; 20. Murthy Mukkavilli 16; 21.Paul Rajan 16; 22.Prasad Gudavalli. 17, 23.Priya Fabrics 10; 24.Radhika Nagubandi 16 25.R.K.Video 26; 26.Ramalakshmi Yerramilli 10; 27.Sapna Sarees 35, 28.Sam&Raj 36; 29.Sri Emporium 5; 30.Shobha Sarees 34; 31.Skyline Travels 33, State Bank of India 14 33.Thoga Viswam 22; 34.Vijaya Radhakrishna 22; 35.VRD Systems 21; Neetha Corals 30. 37. Chand Palace 6


అట్టమీది బొమ్మ: "ఊరవాలు గుసగుసలాడె".
తాడికొండ శివకుమార శర్మ
PISCATAWAY, NJ.


The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

Ad Rates: Full Page \$300, ½Page \$175, ¼ Page \$100 per year.

## వార్తలు:

1. మన సంఘ శ్రేయోభిలాషులు, రాజాలక్ష్మి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, రాజా రమణయ్య అండ్ కంపెనీ అధినేత, కళాహృదయులు శ్రీ పి.వి. రమణయ్య రాజా గారి షష్ట్యబ్ది పూర్త్యుత్సవము నవంబరు 18, 1987 న మద్రాసులో జరుగనున్నదని మన సభ్యులందరినీ ఆ ఉత్సవములో పాల్గొనమని, వారి పుత్రులు శ్రీ వేంకటరావు, శ్రీ కృష్ణారావు గారలు ఆహ్వానిస్తున్నారు. మీ తరఫున, మన సమితి తరఫున శ్రీ రాజా గారికి సకల శుభములు కలుగవలయునని కోరుతున్నాము. మన సమితి తరఫున డా. కే.వి. రావు, డా. జ్యోతి రావు దంపతులు ఉత్సవములలో పాల్గొంటున్నారు. నవంబరు 19, 1987 న 1987 రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు డా. బి. రామమూర్తి గారికి అందజేస్తున్నారు.

---

1988 ఉగాది సందర్భంగా తెలుగు కళా సమితి ఆంధ్రజ్యోతి యాజమాన్యము, శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ గారు నిర్వహించు "మినీ కథల" పోటీకి విరాళాలు కావలెను. 12 కథలకు 300 రూపాయల చొప్పున, 6 కథలకు 150 రూపాయలు, 12 కార్టూనులకు 1200 రూపాయలు మనం బహూకరించడం పాఠకులకు విదితమే. విరాళాలను మన సమితి కోశాధికారిణికి అందజేయండి. చిరునామా: Ms. NIRMALA AKKAPEDDI, 40 WHITEWOOD DRIVE, MORRISPLAINS, NJ 07950


# Sari Emporium

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS

§§§§§ SPECIAL SALES §§§§§

is going on
Save upto 40 %

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768

¶ Exit 131 off Garden State Parkway
- Take left at the exit. Then
Sharp left - Right at next light.





**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

Northwestern Mutual Life
The Quiet Company

If you are not happy with your current I.R.A., Keough T.D.A and other retirement investments performances or for new accounts read further and direct your inquiries to me. While no one can accurately predict the future, past performance may be a guide.

The return on NML variable annuity contracts during 1986 was generally very good. Using the current series of Account B contracts as an example, the increase in the accumulation unit values was as follows:

| ONE FUND PERFORMANCE | ACCOUNT B 12/31/85 thru 12/31/86 | ACCOUNT B 12/31/81 thru 12/31/86 |
|---|---|---|
| Stock Division | 18.52% | 14.79% |
| Bond Division | 16.49% | 17.27% |
| Money Market Division | 5.11% | 7.81% |
| Multiple Investment Division | 17.23% | 15.20% |

# తమస్సుల తరిమిన దీపావళి

జెర్సీ సిటీలో
  భరతుల పిటీ విన్నాం
కలిమి వున్నా
  కేండ వున్నా
గురుతింపు లేని జాతి వారం.

ఆకస్మికంగా కలిసిన
  ఎడారి బిడారులం మనం.
అదృష్టం వెల్లి విరిసిన
  అనైక్యమనే దురదృష్టం
    వలచిన వారం.

తమస్సులు తరిమి
  మనస్సుల కలిమి
కలిపి పంచుకుంటే
  తెలుస్తుంది దీపావళి వెలుగు.

హృది తెరచి కథ తెలిపిన
  ఎద తెరచిన వీనులు వుంటే చాలు
వ్యథలన్నీ పంచగలము!

జగమంతా నేస్తమే
  మనసంతా వెన్నెలే
ఇల్లంతా ధనమే
  ఉల్లమంతా దీపావళే!!

స్పర్థలు వ్యర్థమనే
  జీవితార్థం యీ దీపలహరిలో
గ్రహియిద్దాము
  విద్యల విలువ నిలుపుకుందాము.

ఉద్యుక్తులై ఈ విద్యుత్తు
  నించుకుందాము
పొంచుకుని పంచుకుందాము.

శాపాలు తొలగి
  పాపాలు తరిగి
కోపాలు తరిమి
  రాగాల మెలగి

తియ్యనీ తెలుగురాగము
  మనస్సు కడవల నింపుకుందాము
మనసులొకటై తెలుగులుంటే వెలుగు
  అసలు సిసలైన దీపావళి వెలుగు.

—డా. దుర్గా నాగేశ్వర రావు మిట్టింటి
ROCKAWAY, NEW JERSEY
అక్టోబరు 24, 1987.

# కొత్త విజయాలు .... డా. ఆరుద్ర

బుద్ధదేవుని కాలమందున
పుట్టలేదని బాధ పొందను
గాంధి మెట్టిన ఈ యుగమ్మే
ఘనతరంబని మెంచెదన్.

వ్యాసవాల్మీకాదులను అను
వాదమున అవమానపర్చక
వారి రచనల నిజము చాటెడి
వర్తమానమె ఉత్తమం.

మగడుపోయిన మగువ బ్రతుకున
దిగులు నింపిన మనువు కన్నను
ఇట్టివారల నాదుకొను వీ
రేశలింగమె ధన్యుడా!

వేదకాలములోన స్వేచ్ఛా
విహగ మగునో కాదో వెలది;
ఆడవారికి క్రీడమిచ్చిన
ఆధునికమును మెచ్చెదన్.

బొందితో కైలాస మేగుట
పూర్వకాలమునందు మృగ్యము
నేటి నరు డెవరెస్టు శిఖరము
నెత్తిపై ధ్వజమెత్తి వచ్చెను.

కాశి కేగుట కాటి కేగుట
కటకటా, గతమందు సమమట!
రోదసీ కుహరమ్ములో ఈ
రోజు ఈదుట సులభమాయెను.

తప్పటూహల భూతమందున
నిప్పుకోడి శిరస్సు దూర్చును;
నేటి నిజముల మొయిలు కనుగొని
నెమలి నాట్యము లాడుచుండును.

ప్రాతలో గల మంచినంతా
చేతులారా సేకరింతును
గతములోపల గరళ ముండిన
గళములోనే దాచుకొందును.

పలువిధమ్ముల గెలుపు బొందుచు
వర్తమానములోన సాగుచు
జీవితాశయ దీపకాంతుల
భావి నిపుడే నింపెదన్.

[పుస్తక ప్రపంచం, జనవరి, 1964

NEWLY OPENED
CHAND PALACE
CHAND PALACE
EXOTIC INDIAN CUISINE
79 Washington Street • Morristown, New Jersey
(201) 539-7433

Buffet & Ala Carte Luncheon
Private Banquet Room For Up To 35 People
Catering
DAILY LUNCHEON & DINNER SPECIALS
Seafood, Vegetarian & Meat Dishes prepared with mild, medium or hot spices. Enjoy authentic Indian tandoori entrees brought sizzling to your table from our charcoal clay oven.

*Bring your own wine*

Open for Dinner 7 Days 5 p.m. to 10:30 p.m.
Lunch Monday thru Saturday 11:30 a.m. to 2:30 p.m.

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) ఉగాది మినీకథల పోటీలో రు.150 గెలుపొందిన రచన

# బందేబి

అది ఓ మారుమూల గిరిజన ప్రాంతం! ఆ ప్రాంతాల్లోనికి సైతం కొద్దిగానో.. గొప్పగానో వైద్య సౌకర్యాలు విస్తరించాయని చెప్పవచ్చు కృష్ణలాంటి వారిని చూసి.

కృష్ణ తను చేసే ఉద్యోగంలో సిన్సియారిటీ, సేవా దృక్పథాలున్న వ్యక్తి..! ఆ మన్యంలోని ఇరవయిరెండు గ్రామాలకు అతనే "డాట్రు బాబు." వాళ్ళ కష్టసుఖాలు తెలుసుకునే 'బల్లో సంగాతు' (మంచి స్నేహితుడు)..!

కృష్ణ ఉద్యోగరీత్యా ఆ ప్రాంతాల్లోనికి వచ్చిన కొద్ది కాలంలోనే అక్కడి గిరిజనుల పరిస్థితుల్నీ.. జీవన సరళినీ ఆకళింపు చేసుకున్నాడు. వాళ్ళ నిత్యజీవితాల్లో పెనవేసుకుపోయి వున్న మూఢ విశ్వాసాలన్నింటినీ ఒక్కసారిగా తొలగించడం కష్టసాధ్యమని తెలిసినప్పటికీ తన వంతు ప్రయత్నం తను చేయసాగాడు..

కృష్ణ మలేరియా హెల్తు వర్కరు. అక్కడి గిరిజనుల రక్తాన్ని స్మియర్ తీయడం, లాబరేటరీ పరీక్షకు పంపడం, పాజిటివ్ కేసులు వచ్చిన వారికి ట్రీట్‌మెంటివ్వడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడంతో పాటు ఆరోగ్య సూత్రాలు బోధించడం అతని విధులు! ఈ విధులన్నిటినీ నెలలో పదహేరు రోజుల్లోనే చేసేసి మిగిలిన రోజులు తమలా కింద బస్తీలకు వెళ్ళి గడిపెయ్యడమంటే ఇష్టపడని కృష్ణని చూసి "ఒరేయ్! నువ్వీ శతాబ్దానికి తగిన మనిషివి కాదురోయ్-" అనేసి తమ దారిని తాము పోయే వారు కొలీగ్స్!

నాగరాజు కృష్ణ స్నేహితుడు, క్లాస్ మేట్ కూడా!

అతనికి సిటీలో మంచి ఆదాయం తెచ్చిపెట్టే ఉద్యోగం వుంది. సిరిని వెంట పెట్టుకు వచ్చిన భార్య వుంది. భార్యలో అందమూ వుంది..! ఆమె మాత్రం ప్రస్తుతం పుట్టింట్లో వుంది. పుట్టింట్లో పురుడు కోసం ఎదురు చూస్తోంది.

## వారణాసి ప్రసాదరావు

నాగరాజుకు ఈ మధ్య చాలా రోజుల్నించి ఏదోలా వుంటోంది! అదెందుకో గమనించిన ఫ్రెండొకడు కదిపాడు నాగరాజుని-

"ఒరేయ్ మన జిడ్డు మొహంగాడు కొండల్లో పనిచేస్తున్నాడు.. తెలుసునా"..

"ఎవడూ.. ఆ..ఆ..కృష్ణగాడేనా.."

"ఆ.."

"అయితే-"

"అయితే ఏంటి గురూ.. కొండల్లో ఏం దొరుకుతాయో తెలీదూ..?" సగం తెల్సీ సగం తెలియనట్టుగా చూసేడు నాగరాజు.

"అలా జిడ్డు మొహం పెడతావేంటి గురూ.. 'ముక్క'సి ఏజన్సీ సరుకు.. నంచుకు కముజు పిట్టా.. మరి తర్వాతది ఇదీ" అని.. ఆ 'ఇది'ని సైగచేసి చూపించాడు ఫ్రెండు! నాగరాజు మొహం వెలిగిపోయింది.

"తప్పదియ్యా.. ఇంత ఎక్స్‌పీరియన్సుండీ ఆ మాత్రం వెంటనే తట్ట లేదంటే నిజంగా నాది




మట్టి బుర్రే గురూ.." ఒప్పుకుని ఫ్రెండుని కుదిపేసాడు.

* * *

చిన్న ట్రావెల్ బేగ్, భుజాన కెమెరాతో బస్సుదిగాడు నాగరాజు. వెనుకనే ఫ్రెండు! సమ్మర్ కాంపుకు వస్తున్నాం అని చెప్పి దిగిన మిత్రులిద్దర్నీ సాదరంగా ఆహ్వానించాడు కృష్ణ.

తన బసకు తీసుకుపోయి భోజన సత్కారాలన్నీ చేసాడు. అంతా గమనిస్తోన్న నాగరాజు ఉండబట్టలేక అనేసాడు-

"రేయ్ కృష్ణా.. చాలా లక్కీరా నువ్వు! ఈ కొండో ళ్ళకేం మందేశావో గానీ కుక్కల్లాగ-నువ్వు ఏదయినా అడగడమే ఆలస్యం..అరక్షణంలో అమర్చి

పెడు తున్నారు'' అని భళ్ళున నవ్వాడు నాగరాజు.

ఫ్రెండు డిటో!

ఆ ధోరణికి కాస్త బాధనిపించినా చిన్నగా నవ్వాడు కృష్ణ. ''మందుకాదు, వాళ్ళను మంచి చేసుకుంటే ఎవరికయినా ప్రాణం పెడతారు..'' అన్నాడు. అంతలో-

''డాక్టు బావూ..డాక్టు బావూ..'' పరుగున లోనికి రాబోయిన బందేబి లోపలున్న కొత్త ముఖాలను చూసి తటాలున ఆగిపోయింది.

''ఫర్వాలేదు..రా బందేబీ..రా.'' పిలిచాడు కృష్ణ.

ఆ పిల్ల బితుకుమంటూ లోనికొచ్చి నిలబడింది.

''వీళ్ళిద్దరూ నా స్నేహితులు... బస్తీ నుంచి వచ్చారు..'' చెప్పాడు కృష్ణ.

ఆ పిల్ల అప్రయత్నంగా చేతులు జోడించింది.. ఇద్దరికీ''నొమస్తె..నొమస్తె..'' అంది.

''ఇదిగో ఈ స్వీట్సు తీసుకు వెళ్ళి నువ్వూ, తమ్ముడు తినండి-''నాగరాజుతీసుకువచ్చిన స్వీట్స్ ఓ ప్లేట్లో పెట్టి అందించాడు కృష్ణ.

ఆమె సంశయిస్తూనే తీసుకుని తుర్రుమంది. ఆమె వెళ్ళిన దెసకే చూస్తూ రెండు నిముషాలకు తేరుకున్న నాగరాజు అడిగాడు..

''ఎవ్రోయ్ ఈ హిల్ బ్యూటీ?!''

''ఈ గూడెం బడ నాయక కూతురు''

''బలేగుంది గురూ కొండ సరుకు!'' నాగరాజు చెవిలో గుసగుసలాడాడు ఫ్రెండు.

''ఆ పేరేంటి గురూ..''

''వనదేవి! ఇక్కడి వీళ్ళ దేవత పేరు! కానీ వీరి భాషలో అది 'బందేబి' అయిపోయింది!''

''తస్సదియ్య.. బస్తీలో వుంటే ఈపాటికి సిన్మా ఫీల్డు దున్నేసును గురూ..'' ఫ్రెండు కెవ్‌కెవ్‌న నవ్వాడు.

''వీళ్ళ నిలాగే ఉండనీరా అవతారం! ఈ ప్రకృతిలో పుట్టిన వాళ్ళు... ఈ ప్రకృతిలోనే పెరిగిన వాళ్ళు... వాళ్ళకి మన తెగుళ్ళెందుకూ అంటించడం!'' మెత్తగా అంటించాడు కృష్ణ.

మిత్రులిద్దరికీ ఆ రోజంతా చూడాల్సినవన్నీ చూపించాడు కృష్ణ. అక్కడి వివరాలను చెప్పాడు. జాలీగా గడిచిపోతోంది మిత్రత్రయానికి. నాగరాజు అక్కడి అందమైన ప్రకృతి దృశ్యాలన్నిటినీ ఫోటోలు తీసాడు. అందులో బందేబి కూడా వుంది! ఆ సంగతి కృష్ణకు తెలియదు..

ఆ రాత్రి గూడేనికి కాస్త దిగువన ఓ గిరిజన స్త్రీకి కాన్పు కష్టంగా వుందని కబురు రావడంతో అక్కడికి రెండు మైళ్ళ దూరంలో వున్న సబ్ సెంటరు ఏ ఎన్నెమ్‌ను తీసుకువచ్చేందుకు బయలుదేరాడు కృష్ణ,తోడుగా ఓ గిరిజనుడిని వెంట పెట్టుకుని.

''రాజూ.. పొద్దునే వచ్చేస్తాను.. భోజనాల ఏర్పాట్లు అవీ చేసే వుంచాను.. రేపు మరో సైటుకు వెళదాం..'' చెప్పి నిష్క్రమించాడు కృష్ణ. కృష్ణ బస ఆ గూడేనికి కొద్ది దూరంలోనే వుంది. అంతా కలిపి నూట ఏభయ్ పాకలు.. గూడేనికి కరెంటు లేదు.. ఓ పాఠశాల వుంది.. అంతే..

కృష్ణ వెళ్ళాక ఓ గిరిజనుడికి పచ్చ నోటిచ్చి ఏజన్సీ బ్రాండుగా పేరుపడ్డ ''జీలుగకల్లు'' తెప్పించాడు నాగరాజు.. ఇద్దరూ ఆ పనిలో పడ్డారు..

ఆ పని పూర్తి కావస్తుండగా బందేబి వచ్చింది. ఆమె చేతిలో కారియర్.. మరో చేతిలో ఆకుదొన్నె..!

''ఇదేంటీ..'' ఆకుదొన్నెను చూపిస్తూ అడిగేడు నాగరాజు.

''మచ్చా..'' చెప్పిందామె.

''చేపల క్రీ లాగుంది గురో-'' వాసన చూసి చప్పరించాడు ఫ్రెండు.

తలాడించింది బందేబి!

''అవన్నీ అక్కడెట్టు..'' ఓ మూల చూపించాడు నాగరాజు. చెప్పినట్టు చేసింది బందేబి.

''ఇదిగో.. ఇలారా.. చూడూ ఈ వేళ మా వాడు లేదు. మరి మాకు మజా చేశావనుకో- నీకు స్వీట్స్.. జాకెట్స్.. ఇంకా..'' నాగరాజుకు తమకం తన్ను కొస్తోంది.

''ఇలాంటి నోట్లూ..'' ఓ పచ్చ కాయితాన్ని చూపించి పూర్తి చేసాడు ఫ్రెండు.

''మరి..ఓ.కే. అనూ..!'' నాగరాజు కళ్ళలో ఎరుపు జీర కమ్ముకుంది.

ఆమె కేమిటీ అర్థమయింది కాదు! ముఖం చిట్లిస్తూ అంది ''ఏమిటీ..''

''ఏమిటా..ఇదీ-'' లేచి ఆమె బుగ్గను కిస్ చేశాడు ఫ్రెండు. భుజం మీది చీరముడి తొలగించాడు రాజు! అప్పటికే వాళ్ళకు కావాల్సినంత వేడి ఇందాక పుచ్చుకున్న సరుకుతో వచ్చేసింది..! ఎదుటనున్న బిగి సడలని వన్నె తరగని కన్నె పరువాన్ని చూసాక ఆ వేడి ఒళ్ళు సలసలా కాగేదాకా వచ్చేసింది! తామేం చేస్తున్నదీ మృగాల్లా మరిచిపోయేరిద్దరూ.



ఆమె అరుస్తూ గింజుకోసాగింది.
అది వారికి మరింత ప్రేరేపణ!
అరవకుండా నోట్లో గుడ్డలు కుక్కాడు ఫ్రెండు!
ఆక్రమించుకోడానికి బలం పుంజుకున్నాడు రాజు!
ఘర్షణ.. పెనుగులాట..!
రామ చిలకకీ రాబందులకీ-
లేడి పిల్లకీ వేట కుక్కలకీ-
మధ్యలా మొదలయిన ఆ ఘర్షణ.. పెనుగులాటల్లో-
రామచిలుకే జయించింది.. లేడిపిల్లే గెలిచింది!
బందేబి చేతి కడియాలకు రక్తం అంటింది.. అది వారిద్దరి నెత్తి మీద నుండి చివ్వింది..!

* * *

కొండల మీదకు సూరీడు వస్తోంటే కృష్ణ వచ్చేడు.. వస్తూనే కొయ్యబారి పోయాడా దృశ్యాన్ని చూసి.

స్నేహితులిద్దరూ టేకు చెట్లకి విరిచి కట్టబడి వున్నారు.

''ఏం జరిగింది..'' తెప్పరిల్లి అడగబోతున్న కృష్ణని వారించాడు దొడ్డ నాయక.

''సూడు బిడ్డ.. మీ బస్తి సంగాతలేం జేసినరో.. నా కూన మీదునా అగాత్తెం జేస్తరు.. ఇగో ఈల్లు.. సొచ్చిమంటి (సూర్యుదులాంటి) నీకు సంగాతలయినరు.. అయి బత్కినారు..గాక నా శ్యత.. మరొగాళ్ళు అయ్యినారు.. ఇద్గో మా తల్లి బందేబికియాటలు గారు..శ్యత్.. మీ బుద్లు మంటి దొక్క''- పులిలా గాండ్రించి ఉమ్మేశాడు నాయక.

ఉరుములా సాగిన నాయక మాటల్ని విన్న కృష్ణకు గుండాగినంత పనయింది. వారికి ఏమేమి తప్పలో.. అందుకు శిక్ష లేమిటో తనకు తెల్సు! కర్తవ్యం వెంటనే గుర్తుకొచ్చి ముందుకు కదిలాడు.. నాయక చేతులు పట్టుకున్నాడు క్షమించమని. నాయక కృష్ణని అదోలా చూసేదు. ఆ చూపులో.. 'నన్నిప్పుడు మొగమాట పెట్టకు బిడ్డా' అన్న భావం వుంది.. 'నావల్ల నీకు బాధ కలిగితే క్షమించు బిడ్డా-' అన్న అభ్యర్థన వుంది..! గ్రహించాడు కృష్ణ.

నాయక గొంతు మళ్ళీ ఉరిమింది-

''ఈల్లు సేసింది తప్పు. తప్పుకు దండించాల- అది మా కులకట్టు-'' చెప్పి కూతుర్ని పిలిచాడు.

'' సూడు తల్లి- ఈల్లు నీ యిదం సెడపాలని మాసినోళ్ళు.. అందుగ్గాన ఈళ్ళకి నీవే సిచ్చ జెప్పాల - ఆన ఇస్తన్న.. సెప్పు- '' అన్నాడు.

బందేబి కళ్ళలో నిప్పులు కురిపిస్తూ చూసింది ఇద్దర్నీ. ఆమేం చెప్తుందో అన్న ఉత్కంఠతో అందరి గుండెలు కొట్టుకోవడం మానేసినయ్.. గాలి కదలిక లేక ఆగింది..! బందేబి ఒకొక్క అక్షరమే కూడబలుకుతూ శిక్ష చెప్పింది..!

గుండెలు కదిలీ.. గాలీ మెదిలిన మరో పావు గంటకు ఆ ఇద్దరి నాగరికుల నొసట- వారి కులదేవత చిహ్నమయిన త్రిశూలమూ..వక్షం పైన ఆదేవి పేరూ పచ్చబొట్లుగా రూపు దిద్దుకున్నయ్..!! ●



## నా గురించిన విశేషాలు

తొలి ఊపిరి పీల్చిందీ, గువ్వమావిని ఊగిందీ ఉత్తరాంధ్రలోని 'సోంపేట'లో (శ్రీకాకుళం జిల్లా). తొలి సారిగా ఎదలో కదిలిన భావాలకు అక్షర రూపమిచ్చిందీ అక్కడనే. అలా ఇరవయ్ వసంతాలు.

ఉద్యోగం , కుటుంబం , ఉరుకూ పరుగుల రన్నింగ్ రేస్ గత పధ్నాలుగేళ్ళుగా విజయనగరంలో. ఇప్పటిదాకా ఓ రెండు పదుల కథలు, వగైరా వివిధ పత్రికలలో ''పడి''వున్నయ్! ''నేటి సాహిత్యానికి కొత్త విలువల వలువ లివ్వకపోయినా ఫర్వాలేదు – ఉన్నవి ఊడగొట్టకండి'' అని చెప్పే మిత్రుడు, మహా మేధావి శ్రీ కళ్ళేపల్లి భాస్కరరావుకి ఏకలవ్యుణ్ణి నేను.

—వారణాసి ప్రసాదరావు,
విజయనగరం

*ANSWER TO THE QUESTION OF THE MONTH (10 of '87 )*

*Q: The only national flag in the world which has different front and back designs is...?*
*A: ..........is that of Paraguay.*

*... K.V. Rao*


718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

# గళ్ళనుడికట్టు - 6

- బంగారు సరోజినీదేవి
ROSLYN, NEW YORK



## ఆధారములు

**అడ్డము**

1. అంతుతెలివివాడు
3 నింగి
7 ఈ కాలములో రావి, తిరగ బడేవి. ఏకవచనము
9 కొండ
11 ఒక నెల పేరు, తమిళోము
12 వెండినగ, చేతికి వేసుకునేవి
13 సూర్యుడు
17 కాని, తిరగబడింది
18 స్నేహం, దగ్గరగా వుండేవాడు
19 ఈ యుగము
20 నీటి పుట్టినది, పద్మము
22 స్వర్గము
23 వేసవి కాలంలో మంచి నీళ్ళు పెట్టుకునేది
24 దీనికే తెంబండే పరుగు
25 త్రిభుజము
26 తిరగబడిన రాక్షసుడు

**నిలువు**

1 హవాయి రాష్ట్రం దీనికి ప్రసిద్ధి
2 కాలము
4 అడవి
5 శనగలో మధ్య లోపించింది
6 సన్యాసి, మోక్షము లభించిన వాడు
7 ఉరుకు, తిరగబడింది
8 "దయలేనివారు మీ ——," పుష్పవిలాపం
14 కమలముల వంటి కన్నులు కలది.
15 బ్రహ్మ పుట్టినది.
16 కలుపుగోలుతనము
18 —— పువ్వుడే. ఆంధ్రులకు అతి ప్రియమైనది.
19 "పగలే వెన్నెలా —— ఊహలకే కన్నులుంటే
21 సంతోషము
27 "నడిరేయి ఏ —— లో స్వామి నిను చేర."

( వచ్చే సంచికలో సమాధానాలు )

---

"దూదు నేను యిక్కడికి వచ్చేటప్పుడు తెల్లనైన కట్టు కొట్టానా? ఎర్రనైన కట్టు కొట్టానా?" అడిగాడు గుర్నాధం మంగలి వాడిని.

"తెల్లటయ్యేనండి"

"అయ్యబాబోయ్ అయితేయిది నీవు గడ్డానికి పెట్టిన గాట్లనుండి కారిన రక్తంతో తడిసి యిలా ఎర్రగా అయిందన్నమాట?"

—యం. మహేష్ సాయికుమార్. వనపర్తి

### వాక్యం

"ఒరే శ్రీను! తెలుగు, ఇంగ్లీషు కలిపి వున్న ఒక వాక్యం చెప్పరా" అన్నారు టీచర్.

"ఇఫ్ అయితే బట్ కాని వాట్ అంటే ఏమిటి?" అన్నాడు శ్రీను తడుముకోకుండా.

—పేరి కామేశ్వరరావు. అమలాపురం

**Livingston Pediatrics**
(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSWICK
NJ 08901
(201) 246-7171

3542 STATE HWY. 27
KENDAL PARK
NJ 08824
(201) 297-1707

WEEKEND AND EVENING HOURS AVAILABLE

**GRAND OPENING ON MAY 16, 1987**
************************************
§§§ P R I Y A   F A B R I C S §§§
************************************
( I.E.M. INC. )

**56 BROADWAY, PASSAIC, NJ 07055**

**TELEPHONE: (201) 779-0772**

## SAREES, DRESS MATERIAL & CORALS ###

#### costume tailoring ####

( Ladies Dresses, Salwar Kameej , & Saree Blouses etc. )

FOR YOUR FABRIC & BEST COSTUME TAILORING NEEDS V I S I T P R I Y A

## TELUGU JYOTHI'S 20QUESTIONS OF THE MONTH

In this forum every month 20 interesting questions will be asked and informative answers provided elsewhere in this issue of Telugu Jyothi.

This month's topic is "The Big Cats" or The Wild Cats. All wild cats attack and kill by surprise. Cats are considered as the nearest thing to a perfect stalling and hunting animal that the evolutionary process has yet produced, more than 190 million years ago. The lions, the tigers, the leopards, the jaguars, the pumas, the cheetahs, the lynxes and the bobcats, the servals and the carcals etc - all come under this catogary.

1. Amongst the wild cats, which is the fastest one ?
2. Amongst the wild cats, which is the biggest/heaviest one ?
3. Amongst the wild cats, which is the smallest one ?
4. Amongst the wild cats, which one can not roar ?
5. Amongst the wild cats, which one is known as the 'sport of Indian Kings' ?
6. Amongst the wild cats, which one can chew its food ?
7. Amongst the wild cats, which one can see colors ?
8. Amongst the wild cats, which one is considered as "not a precision hunter" ?
9. Amongst the wild cats, which one likes swimming best ?
10. Amongst the wild cats, which one is considered as a 'formidable killer' ?
11. Amongst the wild cats, which one is the commonest man-eater ?
12. Amongst the wild cats, which one hunts as a group ?
13. Which is the most favourite food of each of the wild cat species ?
14. Which National Park ia considered as the "Lions' Paradise" ?
15. What are the differences between cats and dogs as far as the eye is concerned ?
16. What are the differences in skin marking amongst the cheetah, jaguar and leopard ?
17. All cats, big or smalll, have a characterstic mark near the eye. What is that ?
18. Big Cats are found in all continents except two - what are they ?
19. Cheetah is an exception as compared with other big cats in a few things. What are they?
20. Why is the lion called 'the king of the jungle' ?

Answers on page no... 32


**You have a friend**



**FOR YOUR EVERY BANKING NEED**

**STATE BANK OF INDIA**

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో రు. 300 గెలుపొందిన రచన






వేసవి సెలవులకి అత్తగారి ఊరు వెళ్ళాము. నలుగురు అన్నదమ్ముల్లో మావారు ఒక్కరే పై ఊళ్ళో ఉద్యోగం. మిగతా అందరూ ఇక్కడే ఉమ్మడి కుటుంబం. మధ్యాహ్నం ఎండ వేళ. సెలవులు పెట్టుకున్న మగవాళ్ళతో సహా అందరూ ఎండకి నిద్దర్లు పోతున్నారు. భోజనాలు కానిచ్చి పగటి నిద్ర అలవాటు లేక చేతికి దొరికిన పుస్తకం తీసుకుని విశ్రాంతిగా నడుం వాల్చాను. కింద చాప మీద చంటి పిల్లవాడిని జోకొడుతూ కూర్చుంది మా ఆఖరి తోడికోడలు- ఆడబడుచు కూతురు కూడాను- పద్మ. పుస్తకం మూసి గట్టిగా నిట్టూర్చాను.

"అంతలా నిట్టూర్చావేమిటి అత్తా" అంది పద్మ చనువుగా.

"ఏమిటో పద్మా. ఈమధ్య చూసిన ఒకటి రెండు చావులు, చదువుతున్న కథలు వైరాగ్యం పెంచేస్తున్నాయి నాలో. పుస్తకాలన్నీ దయ్యాలు, ప్రేతాలు కథలే. పొద్దున లేచిన దగ్గర్నుంచీ ఎంత తాపత్రయ పడిపోతాం! కన్ను మూస్తే ఏమీ తెలియదు. అయినా అలా కొట్టుకుంటూనే వుంటాము. ఏ పని చేస్తున్నా-ఈ పని చెయ్యకపోతే ఏమి- అనిపిస్తుంటుంది. ఒక్కొక్కసారి భయమేస్తుంది. ఇన్ని బంధాలు పెంచుకుని, జీవితం అంటే ఇంత తీపి పెంచుకుంటాం, తర్వాత ఏమవుతాం మనం? ఎక్కడికి వెళ్ళిపోతాం?" అన్న నా వైపు చూస్తూ.

"నిజమే అత్తా. నువ్వు ఇంతలా చెప్తుంటే నాకూ అనిపిస్తోంది. ఈ పిల్లవాడి మీద ఇంత మమకారం పెంచుకుంటాం. వీడిని పెంచుతాం. వాడు అనుకున్నట్టు పెరగకపోతే నిరాశ పడతాం. ఇవన్నీ ఎందుకు? ఎవరికి ఎవరం?" అంది.

ఆ పిల్ల మాటలకి భయమేసింది. 'ఇంత చిన్న పిల్లకి ఇలాంటి కబుర్లు చెప్తున్నానేమిటి?' అనుకున్నాను. ఇంకా ఏదో అంటోంది-

"ఎవరి ప్రాణాలూ పట్టుకుని ఆపలేం. అయినా ఎంత ఆరాటం? ఇలా ఆలోచిస్తుంటే నిస్త్రాణ వస్తుంది. ఒక చీర అన్నా, నగ అన్నా ఆసక్తి పోతుంది, ఇవన్నీ తగిలించుకుని ఏం చేస్తాం అని. ఏది కట్టుకుంటే రోజు గడిచిపోదు?"

పద్మ నన్ను మించిపోయింది. ఎవరితోనన్నా నేనిలాంటి మాటలు మాట్లాడితే, అందరూ నన్ను పిచ్చిదానిలా చూసేవారు. 'ఈ వయస్సులో ఈ కబుర్లు ఎందుకు లెద్దురూ. ఇంకా టైముంది దానికి. హాయిగా జితేంద్ర, శ్రీదేవి సినిమాకి పోతే




అన్ని వైరాగ్యాలు వదిలిపోతాయి' అనేవారు గాని ఇలా వంత పాడిన వాళ్ళు ఎవరూ లేరు.

పిల్లవాడి నిద్ర పాడవుతుందని మాట్లాడకుండా ఆలోచిస్తూ ఉండిపోయాను. తట్టి పిలుస్తున్నట్టు అనిపిస్తే గబుక్కున పక్కకి తిరిగాను. నోటి మీద వేలుంచి మాట్లాడవద్దని సైగ చేస్తూ కింద పడుకున్న పిల్లవాడి వైపు చూపించి, లేచి రమ్మన్నట్టు చెయ్యి ఆడించింది. నాకేమీ అర్థం కాలేదు. లేచిన దాన్ని, నన్ను పట్టుకుని చప్పుడు కాకుండా వీధి తలుపు తీసి గేటు దగ్గరకి లాక్కుని వెళ్ళింది. నాకు అంతా అయోమయంగా వుంది.

"అబ్బ-ఎన్ని రోజులయిందో? రోజూ వీడిని పిలవాలనుకుంటాను. మధ్యాహ్నం పూట అందరూ నిద్ర పోతారు. ఎవరూ తోడు ఉండరు. ఈ పిల్లవాడితో ఏదో పనిలో వుండిపోతుంటాను. నీవు వున్నావు ఇవాళ తోడు" అంటూ గబగబా చెప్పి, రోడ్డు మీద స్టీలు సామాన్లు బండి మీద పెట్టుకుని పోతున్న కుర్రాడిని కేకేసింది.

"ఏ వస్తువయినా అయిదు రూపాయిలేనట. ఈ చిన్న బౌల్స్ చూశావా? ఎన్నాళ్ళ నుంచో చూస్తున్నాను కిటికీ లోంచి. టేబిల్ మీద పెట్టుకునేందుకు బాగుంటాయి కదూ. ఈయనకి ట్రాన్స్‌ఫర్ అయిపోతుందట. మాకూ సామాను కావాలి కదా. చక్కగా బల్ల మీద సర్ది పెట్టుకోవచ్చు" అంటూ పరవశంగా వాటిని చూస్తోంది.

నా దృష్టి గ్లాసుల మీద పడింది. ఒకే సెట్టు గ్లాసులు డజను ఉండాలని ఎప్పట్నించో సరదా. తీరనే లేదు. ఎవరయినా వస్తే అన్నీ ఒక్కలాంటివి పెట్టొచ్చు. చవగ్గా కూడా వున్నాయి.

"గ్లాసులు ఎలా ఇస్తావు అబ్బాయి? డజను తీసుకుంటాను. నాలుగు రూపాయిలు చేసుకో" అన్నాను. వాడు కుదరదన్నాడు. అయినా మళ్ళీ అడిగాను.

"చూడబ్బాయి. దీని మూత కొంచెం సొట్ట పోయింది. ఇది కూడా నాలుగు రూపాయిలు చేసుకో. నాలుగు తీసుకుంటాను" అంటోంది పద్మ.

మా ఇద్దరి బేరాలు చూస్తున్న నాకు ఒక్కసారి ఫక్కుమని నవ్వొచ్చింది. 'అయిదు నిమిషాలవలేదు.- ఇద్దరం ఎక్కడలేని వైరాగ్యం, విరక్తి కబుర్లు చెప్పుకున్నాం. ఇపుడిక్కడ చవగ్గా స్టీలు సామాన్లు అనేసరికి పరుగెత్తుకుని రావడమే కాదు, వెధవ రూపాయి కోసం బేరం కూడాను. అదేం మాయ కమ్మేసిందో? ఎక్కడి వైరాగ్యం అక్కడే ఎగిరి పోయింది.'

నా నవ్వు చూసి అర్థం కాక బిత్తరపోయి చూసి పద్మ "ఎందుకత్తా అంత నవ్వు?" అంది.

"ఏమీ లేదు. మన స్టీలు వైరాగ్యానికి నవ్వొస్తోంది" అన్నాను వచ్చే నవ్వును ఆపుకుంటూ, ఆ సామాన్ల కుర్రాడు ఏమనుకుంటాడోనని. ●




# జీవిత కోణాలు

## డాట్ బస్టర్లు - పీలాఫ్ బొట్లు

— ఇందిర, 8 OCT, 1987

(after reading the article "Racism, sca in Jersey city" in India Abroad, 2Oct87)

1. మంచి ఛాయ పసుపు
కొమ్ములు, కుంకుమ
రాళ్ళలో కలిపి
కొట్టిన కుంకుమ - తప్ప
వేరేమీ వాడేది దు.....
మా అమ్మమ్మ!!

2 తరచుగా తిలకం
తీర్చి దిద్దుకున్నా -
పూజలపుడు,
పెద్దల ముందు మాత్రం
వాడుతుంది కుంకుం...
మా అమ్మ!!

3 ఎన్ని ఫాషన్లతో బాటు
సింగార్ బిందీ
శృంగార్ బొట్లు
రకరకాల రంగుల
తిలకాలెన్నో వచ్చాయి
నాతరంలో....
అయినా
ఆఫీసుకి
షాపింగుకి
పెడతానాక
నలకంత బొట్టు.

అడపా తడపా
ఎవి వేటర్లలో
పీలాఫ్ బొట్టు
పెట్టుకుని
పార్టీలకు...
ఎటెండై...
క్షేమంగా...
ఇల్లు......
చేరితే....
చాలనుకుంటాను
. నేను.....

4. ప్లాస్టిక్ యుగంలో
పుట్టిన
మా పుత్రికారత్నం
పెడుతుంది...
రోజూ స్కూలుకు
'నో' బొట్టు
పార్టీలకు, ఫంక్షన్లకు
పీలాఫ్ బొట్టు.

తిలకం కార్పెట్ మీద
ఒలికితే ....
..... నేను
అపర కాళికావతారం
ఎత్తుతానన్న
భయం కానండి..
మరేదైనా కానండి..
కారణం!!

5. డాట్ బస్టర్లు
కలియుగ రాక్షసులంటే
దేముళ్ళు కూడా
మొదలు పెడతారు....
పీలాఫ్ బొట్ల
వాడకం!!

---

Please become TFAS LIFE MEMBERS AND ENJOY THE BENEFITS.

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

presents

## "deepavali" program
## &
## Second ART EXHIBITION

October 24, 1987, Saturday, 3.00 P.M.
Conackamack Middles School, Piscataway, NJ

### PROGRAM

Master of Ceremonies: **Mr. Mahesh Saladi**

3.00 pm Prayer: Ms. Akhila & Mr. Raghunand
3.05 pm Welcome: Mr. C.S. Sastry, Cultural
3.10 pm Pooja Dance: Ms. Radhika Akkapeddi, Ms. Lata Ballem, Ms. Claire McDonough, Ms. Srilata Kintala
3.12 pm "Meera" - Dance: Ms. Priya & Ms. Hima Prabhakar
3.17 pm Carnatic Music: Ms. Umarani Desiraju
3.27 pm Talk - BCT Trust: Prof. Bhavaraju Sarveswara Rao
3.42 pm Dance: Ms. Vijaya Praveena Paruchuri
3.47 pm Tillana: Ms. Nirupama Nukalapati
3.52 pm Light Music: Ms. Geeta Neppalli
4.07 pm Dance: Ms. Priya Radhakrishna
4.10 pm SIVA-PARVATHI - DANCE
MS. BHAVANI RAVANAN, MS DEVIKA UMASANKAR
4.15 pm Song- Adisesha
Ms. Pranati Reddy, Ms. Lata Ballem
4.18 pm SONG : Ms. Ramani Nemani

4.25 pm ART EXHIBITION

Introduction: Dr. Rama K. Jonnada, President, TFAS
Welcome: Mr. Krishna Vemuri, Chairperson Art Exhibition.
Inaugural Address: Ms. Margaret Kruse, Pres. Piscataway Township Council
Recitation of a Poem: "Kalavahini" written By Prof. V.V. Ramanadham
Recited by Dr. Kidambi Raghunath
Release of the Souvenir:
Prof: B. Sarveswara Rao, Ex-Vice-Chancellor, Nagarjuna University.
TFAS Honors Artistes: Introduced By Ms. Akhila Chintalapati
**** Art Competition

DISTRIBUTION OF TROPHIES & PRIZES
Vote of Thanks: Dr. Rajarao Bandaru, Secretary, TFAS
DINNER
*** Everybody leaves for Art Exhibition Hall

Exhibition Inaugurated By: Ms. Margaret Kruse
...
Video: Dr. Murthy Bhavaraju
Photography: Ms. Leela Ramanadham
Mr. Pratap Nadella

## తెలుగు కళా సమితి

సమర్పించు

## దీపావళి కార్యక్రమము

మరియు

## ద్వితీయ చిత్రకళా ప్రదర్శన

అక్టోబరు 24, 1987, శనివారం మధ్యాహ్నం మూడు గం॥లకు
కనాకమాక్ మిడిల్ స్కూల్, విదర్‌స్పూన్ స్ట్రీట్, పిస్కాటవే, న్యూజెర్సీ

### కార్యక్రమం

**వ్యాఖ్యాత : శ్రీ మహేష్ సలాది**

3.00 ప్రార్థన: కుమారి అఖిల & మాస్టర్ రఘునంద్
3.05 ఆహ్వానం: శ్రీ సి. ఎస్. శాస్త్రి: సాంస్కృతిక ట్రస్టీ
3.10 పూజానృత్యం: కుమారిలు రాధిక అక్కపెద్ది, లత బల్లెం, క్లైర్ మెక్‌డొనా, శ్రీలత కింతల
3.12 'మీరా' - నృత్యం: కుమారిలు ప్రియ, హిమా ప్రభాకర్
3.17 కర్ణాటక సంగీతము: కు॥ ఉమారాణి దేశిరాజు
3.27 ఉపన్యాసం: BCT ట్రస్ట్
ప్రొ. భావరాజు సర్వేశ్వరరావు గారు
3.42 నృత్యం: కుమారి విజయ ప్రవీణ పరుచూరి
3.47 తిల్లానా: కుమారి నిరుపమ నూకలపాటి
3.52 లలిత సంగీతము: గీతా నెప్పల్లి
4.07 నృత్యం: కుమారి ప్రియ రాధాకృష్ణ
4.10 శివ-పార్వతి: నృత్యం: కుమారిలు భవానీ రావణన్, దేవికా ఉమాశంకర్
4.15 పాట - 'ఆదిశేష'
కుమారిలు: ప్రణతి రెడ్డి, లతా బల్లెం
4.18 పాట : కుమారి రమణి నేమాని

4:25 చిత్రకళా ప్రదర్శన

ప్రారంభం: డా. రామకృష్ణ జొన్నాద, అధ్యక్షులు, తె.క.స
ఆహ్వానం : శ్రీ. కృష్ణ వేమూరి, చిత్రకళ చైర్‌పర్సన్
ప్రారంభోపన్యాసం: శ్రీమతి మార్గరెట్ క్రూజ్, అధ్యక్షులు పిస్కాటవే టౌన్‌షిప్ కౌన్సిల్.
పద్యపఠనం: "కళావాహిని" రచన: ప్రొ॥ వి.వి. రామనాథం
పఠనం: డా. కిదాంబి రఘునాథ్
ప్రత్యేక సంచిక ఆవిష్కరణ: ప్రొ. బి. సర్వేశ్వరరావు
మాజీ ఉపాధ్యక్షులు, నాగార్జున విశ్వవిద్యాలయము
(*) కళాకారులకు ప్రత్యేక బహుమతులు:
పరిచయం: కుమారి అఖిల చింతలపాటి
(x) చిత్రకళా పోటీలు

బహుమతి ప్రదానం
వందన సమర్పణ: డా. రాజారావు బండారు, కార్యదర్శి
విందు భోజనం
(*) ఈ సమయంలో అందరూ ప్రదర్శన శాలకు వెళ్ళవలెనని ప్రార్థన.
ప్రదర్శన ప్రారంభకులు: శ్రీమతి మార్గరెట్ క్రూజ్

వీడియో: డా. భావరాజు మూర్తి
ఫోటోగ్రఫీ: కుమారి లీలా రామనాథం, శ్రీ ప్రతాప్ నాదెళ్ళ

Some Comments on Art Exhibition

Bhagwan KAPOOR

1. Very good organization and arrangements

Margaret Kruse
such talent and interest in art! I hope your organization prospers.

Thilothama Prabhakar.

It was a beautiful well organised program. Keep it up.

This is an excellent Art exhibit and I like all the articles in the magazine. C. Chandra Kumar
I also like the food.

[illegible] Rao [illegible]
Congratulations for the excellent organization of cultural events

[illegible]

Well done! Keep it up! Anticipate many more of such Exhibitions.

Lakshmi Karra
10/24/87


WITH BEST COMPLIMENTS FROM

DR. PRASAD R. GUDAVALLI

AND

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300



**Krishna M. Vempaty**
ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

# తరాల అంతరం . . .

డా. నందివాడ పుతలీబాయి, HYDERABAD.
ELMHURST, NY

"మీకేం తెలియదు నాన్నా. ఊరుకోండి." అన్నాడు రమేష్.

"పెద్దవాళ్ళని అలాగేనా అనడం" అని గదిమింది లక్ష్మి.

"నాన్న పెద్ద ఇంజనీరు. పెద్దవారు. కనుకనే మా సంగతి తెలియదు. ఆస్తమానం చెల్లెలి విషయాలు కల్పించుకోకమ్మా. మా తరం వేరు." మాట్లాడబోతున్న లక్ష్మిని వారించాడు శ్రీనివాసరావు.

"నీ తరం మాత్రమేనా మారింది?" అన్నాడు నవ్వుతూ. "కాస్త ఆలోచించు. సాయంత్రం కలుద్దాం" అని బయటకు వెళ్తున్న తండ్రిని చూసి ఆశ్చర్యపోయాడు. తనే తండ్రి పరిస్థితిలో ఉంటే ఎలాగ వాదించేవాడు? అనుకున్నాడు.

పై సంభాషణ ప్రతి ఇంటా నిత్యమూ జరిగేదే. అనాదిగా తల్లిదండ్రులూ - పిల్లలూ ఉంటున్నా ఈ తరాల తేడా (generation gap) ఇప్పుడింత సమస్య కావడానికి కారణం ఏమిటి?

ఉమ్మడి కుటుంబాలలో పెద్దవారిదే బాధ్యత, పెత్తనమూనూ. కాలానుగుణంగా చిన్నకుటుంబాలు ఏర్పడినా తలిదండ్రుల బాధ్యతను పిల్లలు స్వీకరించడమూ, అందరూ కష్టసుఖములలో పాలుపంచుకోవడమూ జరిగినది. కానీ, ఇటీవల ఈ తరాల - అంతరాలు అధికమయినవి. దానికనేక కారణాలున్నాయి. మొదటిది సమాజదృక్పథంలో మార్పు. జీవితపు విలువలు కూడా మారినవి. విజ్ఞాన వినోదాలనేక రకాలుగా మేధస్సును ఊపందిస్తున్నాయి. పిల్లలకి తెలివితేటలు, పరిశీలనా శక్తి పెరిగింది. "కాసబియాంకా", "ప్రహ్లాదుడు" వారి మెప్పును పొందలేరు. హైస్కూలు చదువులదాకా టీచర్ల, పెద్దల అదుపులో వుంటారు. తరువాత కాలేజీ వాతావరణం. ఇంట్లో ఇచ్చే ప్రత్యేక ప్రతిపత్తి, యువతకి పైరుగాలి లాగా వంటికి ఆహ్లాదాన్నిస్తుంది. ఈ వాతావరణం స్నేహితుల్ని, పిల్లల్ని ప్రత్యేకతకోసం, ప్రతిదీ మార్చాలనే తపన ఏర్పరుస్తుంది. ఇంట్లో ఎదిర్చి మాట నెగ్గించుకున్న వారిపట్ల ఆరాధన పెరుగుతుంది. అందువలన వారికి పెద్దల ప్రవర్తనలో ప్రతి విషయమూ ప్రశ్నార్థకమవుతుంది. సంసార బాధ్యత వహించిన తండ్రిని పాత భావాల మనిషిగా అల్పంగా భావిస్తాడు కుమారుడు. "అందరి గొడవా ఆయనకెందుకు? నేనే అయితేనా! తాతని అదుపులో పెట్టేవాడిని" అనడం కద్దు. ఈ ఆత్మవిశ్వాసం అధికమై, అహంభావమై అనేక అనర్థాలకి దారితీస్తున్నది. యువత కోరికలకూ, శక్తికీ లంగరందడం లేదు. ముందుకుపోవడమే తప్ప వెనక్కి తిరిగిరావడం తెలీక, జీవితంలో రాజీపడలేక సంఘానికి సమస్యగా తయారయ్యే అవకాశాలెక్కువవుతున్నాయి. పై తరం వారికీ బాధలు లేవు. సంప్రదాయపు మూసలో కుటుంబసభ్యులంతా ఒకే తీరులో వుంటారు. అట్టివారికి "ఒకే తానులో గుడ్డలని" ఆ వంశం వారంటే మళ్ళీ చెప్పాలా? అన్న మాటలు వచ్చాయి. వంశ గౌరవమనీ, ఇంటి మర్యాదలనీ ఒకే పద్ధతి జీవితం ఉంటుంది. తన కిష్టం లేకపోయినా, చేసే పని పూర్తించకున్నా "నేనేలాగ అడగను నాన్నని!" "ఎందుకు చేశావో అలాగని" ఊరుకోవడమేగానీ అవిధేయత తెలియదు. బాధ్యత తెలిసిన తలిదండ్రులు, విజ్ఞత తెలిసిన పిల్లలూ పరిపాటి సమాజంలో ఇటీవల వరకూ.

కానీ, కాలం మారింది. ఇటు పాతపద్ధతులు నచ్చక, కొత్త పద్ధతులు కుదరక మధ్యస్థంగా నలిగిపోతున్నాయి కుటుంబాలు. స్వతంత్రత కోసం తహతహలాడే పిల్లల జీవితాలు గాడి తప్పకూడదనే తపన ప్రతి తల్లి తండ్రులకే వుంటుంది. కానీ పెద్దల కనుసన్నలలో పిల్లలు మెలిగే కాలం పోయిందన్న నిజం మనం తెలుసుకోవాలి. పిల్లల మన్నన పొందాలంటే పెద్దలు చాలా జాగ్రత్తగా మసలుకోవాలి.

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

- Checking and Savings Accounts (at New York Branch)
- Certificates of Deposit including Euro dollar deposits
- Remittance Facilities
- Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

కేవలం మాటలు చెబుతే వినరు. పెద్దల లోటుపాటులను సులభంగా గ్రహించి వారిని తేలికగా అంచనా వేస్తారు. వారి మనసులో పడిన ముద్ర మరి చెరపలేము. ఈ తరం వారిని మెప్పించడానికి పెద్దలు జీవితంలో అనేక రకాలుగా శ్రమ పడవలసి వస్తున్నది. శాసించే రోజులు పోయాయని గ్రహించి వారికి జీవితపు విలువ తెలియజేయడానికి ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలి. వారి ఆలోచనా పరిధిని పెంపొందించాలి. వారి ఆలోచనా సరళిని అందుకునే ప్రయత్నం చేయాలి. స్నేహితునిలాగా వారినందుకోగలగాలి. పిల్లలకిప్పుడు కాలానుగుణంగా సంఘభయం, పాపభీతి లేవు. వయస్సుని బట్టి ప్రియవాక్యాలు నచ్చినట్టుగా హితవాక్యాలు రుచించవు. కనుక, యీ తరం వారితో కలిసిపోవాలంటే వారినర్థం చేసుకుని నాజూకుగా మన భావం తెలియజెప్పాలి.

మానవజీవితంలో యవ్వనం చాలా ముఖ్యదశ. అన్ని విధాల ఫలప్రదమైన దశ. కానీ, అస్తవ్యస్తం కాకుండా జాగ్రత్త పడాలి. దీనికి కుటుంబంలోని వారంతా సమరసభావంతో వున్నప్పుడు ప్రశాంత వాతావరణం ఏర్పడి భావితరం శోభాయమానం అవుతుంది. లేకపోతే వుద్వేగంలో యువత ఎదురుగాలి కెగిరి పోవచ్చును. తెలివితేటలు, అవకాశాలు ఎక్కువగా వుండి కూడా వారనేక విధాలుగా ఆశాభంగం చెందుతున్నారు. ఆరంభంలోనే జీవితం ప్రశ్నార్థకమవుతున్నది. రాజీపడలేక మత్తు పదార్థములవంటి వాటికి లోబడి తమకు, కుటుంబానికి కూడా నిరర్థకమౌతున్నారు. యువతకున్న ప్రాధాన్యం వారు, పెద్దలు గ్రహించి ముందుకు సాగాలి. అదే సమాజ కళ్యాణానికి పునాది. ●

---

## వ్రతం చెడ్డా....

ఆదివారం నాడు ఏదైనా తెలుగు సినిమా చూద్దామని బయలుదేరాను. ఎండ మిక్కుటంగా ఉండడం వల్ల కాబోలు కోఠీ బస్‌స్టాపులో జనం అంత ఎక్కువగా లేరు. ఒక పావుగంట ఎదురుచూసిన తరువాత ఒకటో నంబర్ బస్ ఒకటి వచ్చింది. ఒక ప్రయాణీకుడు బస్‌లోపలనుంచి తలుపు వరకు వచ్చి బయటకు చూస్తూ తలుపుకు అడ్డంగా నిలబడ్డాడు. బస్ దిగవలసిన మరొక ప్రయాణీకుడు "గట్ల అడ్డు నిలబడితివి! నీవు ఉతరవు. నన్ను ఉతరనివ్వవు" నీవు దిగవు నన్ను దిగనివ్వవు అని 'తెంది' లేక తెలుగు భాషలో కాబోలు కోప్పడ్డాడు. అడ్డంగానిలబడినప్రయాణీకుడు ఆ భాషను అర్థంచేసుకున్నట్లు మొహంపెట్టి చిరునవ్వుతో అడ్డు తొలిగాడు. నేను బస్ ఎక్కి ఖాళీగావున్న ఆఖరువరుసలో కూలబడ్డాను. నా ప్రక్కనే నా మిత్రుడు ఆంజనేయులు కనపడ్డాడు.

"ఏరా ఎక్కడికి బయలుదేరావు?" అని ప్రశ్నించాడు. "సినిమాకు" అని సమాధానం చెప్పాను. "నీకేమిరా! పిల్లా పీచూ లేరు. ఎన్ని సినిమాలైనా చూస్తావు. ఎన్ని పానీయాలైనా పుచ్చుకుంటావు" అంటూ తన అక్కసు వెళ్ళబుచ్చుకున్నాడు. "ఇంతకీ ఏ సినిమాకి?" అని తిరిగి అడిగాడు. "ఊళ్ళోవున్న తెలుగు సినిమాలన్నీ చూశాను 'ప్రతివాద భయంకర' అనే చిత్రం ఒకటే మిగిలిపోయింది. అది చూద్దామని బయ...."

సరిగ్గా ఆ సమయంలోనే టెలిఫోన్ వారో, నీటి సరఫరావారో, రోడ్డు అడ్డంగా త్రవ్వేసి అస్తవ్యస్తంగా పూడ్చిన గోతి మీదుగా బస్సు పోవడంవల్ల ఏర్పడిన కుదుపులో "..ల్దేరాను" అనే నా మాటలు గాలిలో కలిసిపోయాయి.

మరో అయిదు నిముషాల తర్వాత ఒక స్టాపులో బస్ ఆగింది. నా మిత్రుడు ఆంజనేయులుకు అటుప్రక్కన కూర్చున్నవ్యక్తి బస్ దిగడానికి ద్వారం దగ్గరకు పోతున్నాడు ఆంజనేయులు తన జేబు తడుముకొని. ఒక్క ఉదుటున ఆ వ్యక్తిని వాటేసుకున్నాడు.

"ఆంజనేయులు ఏమిటి నీవు చేస్తున్నది?" అని అరిచాను.

"ఈ పెద్దమనిషి నా పర్సు కొట్టేశాడు. ఈయన జేబులు వెతకాలి" అని తన కౌగిలిలోని ఆ వ్యక్తిని మరింత బిగిస్తూ ఆంజనేయులు జవాబిచ్చాడు.

ఇంతలో సీటుక్రింద నా కాలికి ఏదో తగిలింది. తీసి చూద్దునుగదా అది ఒక మనీపర్సు. ఇందాక బస్ కుదుపులో అది ఆంజనేయులు జేబునుంచి క్రింద పడినట్లుంది. "ఇదేనా నీ పర్సు?" అని దాన్ని చూపుతూ ఆంజనేయుల్ని అడిగాను. "ఔనౌను" అంటూ ఆ వ్యక్తిని తన బాహుబంధంనుంచి విడిచేశాడు.

"వెరీ వెరీ సారీ. క్షమించండి. ఎక్స్‌క్యూజ్ మీ" అంటూ రెండు భాషల్లో ఆ వ్యక్తి క్షమాపణ చెప్పుకున్నాడు. ఆయనెవరో నిజంగా పెద్ద మనిషి కావడం వల్ల —

"ఇంకెప్పుడూ ఈ విధంగా తొందర పడకండి. చాలా అనర్థాలు కలుగుతాయి" అని సలహా యిచ్చి బస్ దిగిపోయాడు.

"చాలా పొరపాటయిందిరా. నా జన్మలో ఇట్లా ఎప్పుడూ జరగలేదు" అంటూ ఆంజనేయులు తన పశ్చాత్తాపం మరోసారి ప్రకటించుకున్నాడు.

"పోనీలే. వ్రతం చెడ్డా ఫలం దక్కింది. నీ పర్సు సురక్షితంగా వుంది ఇంతకీ నీ పర్సులో ఎంత వుందేమిటి?" అని అడిగాను

"మూడూ ముప్పావలా" అని సమాధానమిచ్చాడు మన రామ భక్తుడు

— ఎ. సోమసుందరరావు


Century 21®

REALTOR® MLS

**ANN CAIAZZO REALTY, INC.**
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

- o Buying a home
- o Selling a home
- o Commercial and Investment propert
- o Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

**LAKSHMI VADAPALLI, M.D.**

ANNOUNCES THE OPENING OF HER OFFICE

For

**INTERNAL MEDICINE**

**AND**

**DIABETES**

at

1950 Highway 27
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Office Hours By Appointment
**Telephone (201) 821-0873**

MATRIMONIAL:

THIS IS A COMMUNITY SERVICE OFFERED BY TFAS. TFAS NOR ITS EXECUTIVE COMMITTEE, BOARD OF TRUSTEES OR ITS MEMBERS ARE NOT RESPONSIBLE FOR ANY CONSEQUENCES THAT MAY ARISE OUT OF THIS SERVICE. . . . . . . . . . TFAS.

================================================================

Correspondence Invited :

MX1) For a brahmin gentleman, 31 years highly qualified, working in NYC, US Resident; from well educated brahmin girls in US. Please call Mrs. Girija at (609)799-6303.

MX2) For a brahmin gentleman, 32 years, 5'6" tall, highly qualified, working in US; from educated brahmin girls of 25-28 age. Please call Mrs. Sarada at (417)883-8590.

MX3) For Andhra Vysya Engineer, 26 years, 5'11" tall, working in India; from attractive US immigrant/citizen girls under 25 years. Please call Mr. Chetty at (301)667-1316.

MX4) For Brahmin gentleman, 26 years, BS(EE), employed in Vizag, India; from US immigrant/citizen girls.Please call Dr.Swarna at (714)625-5810.

MX5) For a arya vysya gentleman, 26 years, 5'5" tall, Dentist,presently residing in US; from educated US immigrant/citizen girls. Please call Dr. Vinod at (312)921-3191.

MX6) by US citizen sister for her handsome Naidu brother, 31 yrs, 5'11" tall;fair;MSc,PhD;presently living in India. Please call (606)439-1680.

MX7) For a brahmin gentleman, 28 years, 5'10" tall, working in NYC,well qualified; from educated US immigrant/citizen brahmin girls. Please write to address given below.

MX8) For a naidu gentleman, 30 years, 5'8" tall, US resident, working in NYC; from educated girls. Please write to the address given below.

================================================================

FX1) For a well educated brahmin girl, 30 years, 5'1" tall, working in NYC, US resident; from well educated brahmin gentlemen in US. Please write to the address given below.

FX2) For a well educated brahmin girl, 25 years, 5'4" tall, working in NYC; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX3) By parents for their beautibul 27 years daughter, 5'2" tall, B.A; presently residing in US;from well settled US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX4) For a well educated brahmin girl, 21 years, 5'2" tall, working in NYC; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX5) For a highly qualified brahmin girl, 24 years, 5'5" tall, well employed, US citizen; from well educated brahmin gentlemen. Please write to the address given below.

FX6) For a well educated brahmin girl, 24 years, 5'4" tall, US citizen; from well qualified brahmin gentlemen. Please write to address below.

FX7) For a well educated brahmin girl, 23 years, 5'1" tall, working in NYC; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX8) For a well educated telugu girl, 27 years, 5'1" tall, US citizen; from educated telugu gentlemen. Caste no bars. Write to address below.

FX9) For a well educated brahmin girl, 24 years, 5'3" tall, student; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please call Mrs. Usha at (919)848-9641.

FX10) For well educated brahmin girls aged 23 and 22 years, 5' & 5'2" tall respectively, presently living in US; from well settled brahmin gentlemen. Please call Mrs. Sailaja at (714)623 3666.

Address for Correspondence :

TFAS Matrimonial Service, 13630 Sanford Ave #1E, Flushing, NY 11352.

================================================================

# వంటలు - పిండివంటలు

-బంగారు సరోజినీదేవి
ROSLYN, NEW YORK

## 1. BROCOLLI వేపుడు

తయారు చేయు విధానము:—

BROCOLLI కూరను సన్నగా తరిగి వుంచాలి. వుల్లిపాయ ముక్కలు సన్నగా తరగాలి. ఎండు మిరప కాయ ముక్కలు, పసుపు, నువ్వు పప్పు, కొద్దిగా నూనె, ఆవాలు, మినప పప్పు, జీలకర్ర, వుప్పు.

నువ్వు పప్పు వుత్తి మూకుడు లో వేయించి పొడుం కొట్టాలి. మూకుడులో నూనె పోసి, ఆవాలు, జీలకర్ర, ఎండు మిరపకాయ ముక్కలు, వుల్లిపాయ ముక్కలు వేసి, వేగాక తరిగిన BROCOLLI ముక్కలు వేసి బాగా కలిపి, వుప్పు పసుపు వేసి, కొద్దిగా నీళ్ళు చల్లి, దోరగా వేయించాలి. వేగిన తరువాత పప్పు పొడుం వేసి బాగా కలిపి దించాలి . . . . . . . . . ●

## 2. ఆకు కూరల పచ్చడి

తోటకూర, పాలకూర, కొత్తిమీర, SPINACH, COLLARD GREENS, ఆకుకూర కడిగి సన్నగా తరిగి వుంచాలి.

...కావలిసిన వస్తువులు...

సెనగ పప్పు 2 చెంచాలు ( టీ స్పూన్‌తో, ఎండు మిరప కాయలు మనకు కావలిసిన కారమును బట్టి, మినపపప్పు 1 చెంచా, కొద్దిగా ఆవాలు, జీలకర్ర, పసుపు, వుప్పు, బెల్లము, చింతపండు.

మూకుడులో నూనె వేసి సెనగ పప్పు, మిన పప్పు, ఆవాలు, జీలకర్ర దోరగా వేగాక, తరిగిన కూర వేసి వుప్పు, పసుపు వేసి కొద్దిగా నీళ్ళు వేసి, మూత వేసి వుంచాలి. ఆకుకూర వుడిగాక దించి చల్లారాక, బెల్లము చింతపండు వేసి మెత్తగా రుబ్బుకోవాలి. 2-3 రోజులు వుంటుంది. అన్నంలోను, దోసెలకు బాగుంటుంది...●

ఏమయ్యా, రోజూ నీవు ఆఫీసుకి లేటేనా? - అని అడిగాడు టైపిస్టుని, ఆఫీసరుగారు
'వంటచేసి వచ్చేటప్పటికి లేటవుతోంది, సార్.'
'నేను చేయడం లేదా?'
'ఎంత కాదన్నా మీది సీనియారిటీ, సార్!'

—కె రామకృష్ణ, రేపల్లె



## ఉషశ్రీ చెప్పిన సుందరకాండము*

(గత సంచిక తరువాయి)

### శుభశకునాలు

త్రిజటా స్వప్న వృత్తాంతం విని రాక్షస స్త్రీలందరూ మూర్ఛపోయారు. సీతాదేవి — ఈ సమయంలో నాకు మరణం తప్ప గత్యంతరం లేదు. ఈ రావణ రాక్షసుని చేతుల్లో మరణించడం కంటె ఆత్మహత్య మేలు. నా ధర్మదీక్ష, పాతివ్రత్యం, సదాచారం అన్నీ వ్యర్థాలు. రామచంద్రుని దర్శించి ఆయనతో సుఖించలేని బ్రతుకెందుకు? ఈ లంకలో నాకింత విషమిచ్చేవారు లేరు. కత్తి కూడా దొరకనివ్వరు.

ఒక్కటే దారి. ఈ కేశపాశంతో ఉరి పోసుకొని మరణిస్తాను, అనుకుంటూ జుట్టు ముడివిప్పి మెడ చుట్టూ త్రిప్పుతూ నెమ్మదిగా లేచి ప్రక్కనున్న చెట్టు కొమ్మ పట్టుకు నిలబడింది.

ఆ సమయంలో ఆమెకు కొన్ని శుభ సూచనలు కనిపించాయి. చేపతోక కదలికవల్ల చలించే తామర పూవు రేకులా ఆమె ఎడమ కన్ను అదిరింది. ప్రాణేశ్వరుడయిన రాముడు తలపెట్టుకుని పడుకునే ఎడమ భుజం అదిరింది. ఊరుభాగం కూడా కొద్దిగా చలించింది. ఆ క్షణంలో రామభద్రుడు తన ఎదురుగా ఉన్నట్లే అనిపించింది. ధరించిన చీర కొంచెం జారింది. అంతలో ఆమె ముఖంలో సంతోషరేఖలు తాండవించాయి. రాహువు నోటినుండి బయటపడ్డ చంద్రబింబంలా ఆమె వదనం వికసించింది. ఎండకు ఎండి, పెనుగాలికి అటూ యిటూ ఊగిసలాడి దెబ్బతిన్న విత్తనం తొలకరి చినుకులతో పులకించినట్లయింది ఆమె శరీరం.

సరే! ఇలా ఆలోచిస్తూ కూర్చుంటే కార్యం పూర్తికాదు. ఈవిడతో మాట్లాడాలి. ఆశ్వాసన కలిగించాలి. దూతకృత్యానికి వచ్చినవాడు బహు జాగరూకంగా ఉండాలి. దేశకాల పాత్రలు గ్రహించి ప్రవర్తించాలి. నా అంతటివాడు లేడు అనే అహంకారంతో దూత ప్రవర్తిస్తే అంతా నాశనం, అని పరిపరి విధాల యోచించి ముందుగా ఇక్ష్వాకు వంశ సంకీర్తనతో, రాముని వీర గుణ గానంతో నా ప్రసంగం ప్రారంభిస్తాను. అప్పు డావిడ శోక భయాలు విడిచి సంతోషంగా నా మాటలు వింటుంది, అని నిశ్చయించుకుని మధురస్వరంతో:

రాజా దశరథో నామ
రథ కుంజర వాజిమాన్
పుణ్యశీలో మహాకీర్తిః
ఋజు రాసీత్ మహాయశాః ॥

రక్షితా జీవలోకస్య
స్వజనస్య చ రక్షితా
రక్షితా స్వ స్వ ధర్మస్య
ధర్మస్య చ పరం తపః ॥

---

రాజ్యాలక్ష్మి ఫౌండేషన్
ప్రచురణ.
మద్రాసు.

అయోధ్యా నగరం రాజధానిగా కోసల దేశాన్ని దశరథుడనే ప్రభువు పాలిస్తున్నాడు. ఆయన సదాచార సంపన్నుడు, కీర్తిశాలి. దేవేంద్రునితో సమమయిన పరాక్రమం కలవాడు. భూతదయాపరుడు. తన ధర్మాన్ని తాను పాలిస్తూ ధర్మరక్షణ చేసేవాడు. ప్రజలందరి యోగక్షేమాలు చూస్తూ ఆత్మీయుల కష్టసుఖాలు కూడా గమనించేవాడు. ఆయన కుమారులలో జ్యేష్ఠుడు రాముడు. ఆయన వేదవేదాంగవేత్త. ధనుర్ధారులలో, అస్త్రవేత్తలలో రామచంద్రునివంటి వాడు లేడు. చంద్రునివలె చల్లని చూపులతో అందరినీ అనుగ్రహించేవాడు.

తన నడవడిని సక్రమంగా సాగించుకుంటూ ఎదుటివారిని సక్రమంగా నడపగలవాడు. శత్రువుల పాలిట యముడు.

సత్యవాక్య పాలన నియమంతో తండ్రి మాట ప్రకారం భార్య సీతాదేవితో, సోదరుడు లక్ష్మణునితో వనవాసానికి వచ్చాడు. అక్కడ సాధువులయిన మునులను హింసించే రాక్షసులను సంహరించాడు. జనస్థానంలో పదునాలుగువేల రాక్షస బలంతో వున్న ఖరదూషణులను యమసదనం చేర్చాడు.

ఈ వార్త విన్న రావణుడు క్రోధోద్రిక్తుడై, రాముని వంచించి ఆయన భార్యను అపహరించాడు. రామలక్ష్మణులు సీతాదేవిని అన్వేషిస్తూ కిష్కింధ చేరి సుగ్రీవునితో స్నేహంచేసి వాలిని సంహరించి సుగ్రీవుని పట్టాభిషిక్తుని చేశారు.

వానరేశ్వరుని ఆజ్ఞానుసారం కామరూప శక్తిగల వానర, భల్లూక యోధులు సీతాన్వేషణకు బయలుదేరారు. ఆ అన్వేషణకు బయలుదేరిన వారిలో నేనొకడను. జటాయువు సోదరుడయిన సంపాతి చెప్పిన మాటలనుబట్టి ఈ లంకలో రాముని ధర్మపత్నిని వెదుకుతున్నాను. ఆ యిల్లాలిని గురించి రామభద్రుడు చెప్పిన గుర్తులన్నీ ఉన్న స్త్రీమూర్తిని ఇక్కడ దర్శించ గలిగాను.

అని మౌనం వహించాడు.

సావధానంగా విన్న సీతాదేవి భయం భయంగా తల పైకెత్తి చెట్టుకొమ్మల సందులలోకి చూసింది. వాయునందనుడయిన హనుమంతుడు ఉదయ సూర్య కాంతులతో గోచరించా డామెకు. మెరుపు తీగలవంటి ఎర్రని కాంతిగల శరీరంమీద తెల్లని వస్త్రం ధరించి వున్న వానరుని చూడగానే ఆమె గుండె దడదడలాడింది. వానరానికి యింత శరీరం ఎక్కడిది! 'హా రామా! లక్ష్మణా!' అంటూ కొంతసేపు విలపించి కన్నీరు తుడుచుకుని మళ్ళీ తల పైకెత్తి చూసింది.

శింశుపావృక్షం మీద కొమ్మల నడుమ తెల్లని వస్త్రం ధరించి మెరుపు తీగలా అరుణారుణ కాంతులతో అలరారే వానరుడు ఆమె కంట బడ్డాడు. బాగా పరిశీలించి చూసింది.

వానరానికి ఇంత శరీరమా! అని ఆశ్చర్యం కలిగింది. నేను కలగంటున్నానా! మేలుకునే ఉన్నానా! అని కళ్ళు నలుముకుని తలపైకెత్తి చూసింది. వంకర తిరిగిన మూతితో వానరుడే కనిపించాడు. భయపడింది. కళ్ళు మూసుకుంది. కలవచ్చి ఉంటుంది అనుకుంది.

కలలో కోతి కనిపించడం కీడు, అనుకుని రామలక్ష్మణులకు శుభమగు గాక! నా తండ్రి జనకమహారాజుకు ఏ ఆపదా రాకుండు గాక! అనుకుంది. నిరంతరం శోకిస్తూ ఉన్న నాకు నిద్రపట్టే యోగం ఎక్కడిది! పూర్ణచంద్రవదన శోభతో నన్ను అలరించే రాముడు దగ్గర లేకుండా నేను నిద్రపోగలనా! నేను నిరంతరమూ నా భర్త రామచంద్రుని గురించే ఆలోచిస్తున్నాను, ఆయననే ధ్యానిస్తున్నాను, మనస్సు ఏ


Professional Quality Transfer of
VIDEO TAPE through
DIGITAL SYSTEM
(From PAL (for India/Pakistan) to NTSC
(for U.S./Canada) or NTSC to PAL)
FREE PICK-UP and FREE
DELIVERY DOOR-TO-DOOR
ANYWHERE IN THE U.S./CANADA
AT NO EXTRA CHARGE.
Transfer done at very competitive rates.
NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




Ask for Sam
R.K. VIDEO DUB INC.
60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)
IN N.Y. STATE, CALL
(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757
IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181
Ask for Rita or John
IN FLORIDA, CALL (305) 372-9443

VRD SYSTEMS
CONSULTANTS
SPECIALIZES
IN
IMS
CICS
IDMS
13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

విషయం మీద లగ్నమై వుంటుందో అదే కంటికి కనిపిస్తూ ఉంటుంది. ఆ విషయాలే వినిపిస్తూ ఉంటాయి. ఆ వాంఛలే నెరవేరుతూ వుంటాయి.

కానీ నాకు నమ్మకం కలగడం లేదు. ఈ రూపం మనస్సుకు కనిపించిందా! కంటికి కనిపించిందా!

ఎందుకు సందేహం! నా కనులముందు వానరుడు కనిపిస్తున్నాడు. చెవులకు శబ్దం వినిపిస్తున్నది, అని రెండుచేతులూ జోడించి సర్వేశ్వరు డయిన ఇంద్రునికీ, అమరగురువయిన బృహస్పతికీ, ప్రజాపతి అయిన బ్రహ్మదేవునికీ, అగ్నిహోత్రునికీ నమస్కరిస్తున్నాను.

నేను చూసినదీ—విన్నదీ సత్యం కావాలి, అనుకుంటూ వుండగా హనుమంతుడు కొమ్మల చాటునుండి చెట్టుదిగి చేతులు జోడించి ఆమె ఎదుట నిలబడి:

తల్లీ! ఉత్తమ వంశంలో ప్రభవించిన నీవు ఈ చెట్టునీడన నిలబడి ఎందుకు విచారిస్తున్నావు? దేవ, దానవ, యక్ష, గంధర్వ, నాగ, కిన్నర, కింపురుష జాతులలో ఏ జాతికి చెందిన దానివి? వసు, రుద్ర, మరుద్గణాలలో ఎవరి యింటి బిడ్డవు?

నా కంటికి దేవతాస్త్రీలా కనిపిస్తున్నావు.

తల్లీ! చంద్రుని వీడి వచ్చిన రోహిణివా!

వసిష్ఠులవారి మీద కోపగించి లేదా వారిని అనుమానించి విడిచివచ్చిన అరుంధతివా!

ఏమీ కాకపోతే నీ సోదరుడుకాని, పుత్రుడుకాని, తండ్రిగాని పరలోక గతులయితే వారికోసం దుఃఖిస్తున్నావా!

అమ్మా! కన్నీరు విడుస్తున్నావు, నిట్టూర్పులు వదులుతున్నావు. నీ పాదాలు భూమిని తాకుతున్నాయి. ఈ లక్షణాలను బట్టి చూస్తే నువ్వు దేవ గంధర్వ గరుడకాంతవు కావు. నీలో రాచరికపు లక్షణాలు గోచరిస్తున్నాయి. ఏ రాకుమారుని భార్యవో అయివుంటావని అనిపిస్తోంది. జనస్థానంలో రావణ రాక్షసుడు అపహరించి తెచ్చిన జానకీ దేవివా!

మహారణ్యాలలో తపస్సు చేసుకునే మహామునుల ఇంట సంసారం చేసే ఇల్లాలు ధరించే వేషంలో వున్నప్పటికీ నీ రూపు రేఖా విలాసాలు చూస్తుంటే రామచంద్రుని భార్యలా కనిపిస్తున్నావు, అని మౌనం వహించాడు.

ఆ మాటలు విన్న సీతాదేవి, వానరోత్తమా! ఆత్మవేత్తా, రాజసింహుడూ, శత్రుసంహార సమర్థుడూ అయిన దశరథ మహారాజుగారి పెద్ద కోడలిని. మహనీయుడూ, విదేహాధిపతీ అయిన జనకమహారాజుగారి ముద్దుల బిడ్డను. నన్ను "సీత" అని పిలుస్తారు. ధీమంతుడయిన రాముని భార్యను. వివాహానంతరం అయోధ్యా నగరంలో రాజభోగాలన్నీ అనుభవించాను. పన్రెండు సంవత్సరాలు గడిచాయి. మా మామగారు మావారి పట్టాభిషేకానికి నిశ్చయించారు ముహూర్తాన్ని. ఈ మాట విన్నది మా పిన్నత్తగారు కైకేయి:

రాముని పట్టాభిషేకం జరిగితే పచ్చి మంచినీళ్ళు త్రాగను. గుప్పెడు మెతుకులు కతకను. ఇలాగే నా బ్రతుకు తెల్లవారుతుంది. అంతే!

న పిబేయం న ఖాదేయం
ప్రత్యహం మమ భోజనం।
ఏషమే జీవిత స్యాంతో
రామో యద్యభిషిచ్యతే॥

ఈనాటి వరకూ మీరు నామీద చూపుతున్న ప్రేమ వాస్తవమే అయితే రాముడు అరణ్యానికి పోవాలి, అని ఆవిడ కోరుతూండగానే మహారాజు మూర్ఛపోయాడు.

మావారు సత్యవాక్పాలన నియమ పరాయణులు కనుక తండ్రి చేసిన వాగ్దానాన్ని పాలించడానికి అడవికి వచ్చారు. రాజభోగం కంటె తండ్రిమాట ఆయనకు ఎక్కువ.

తన ప్రాణం పోతున్నా అంగీకరిస్తారు కాని ఒకరికి క్లేశం కలిగే మాట కూడా ఆయన నోట రాదు. అందువల్లనే మనసా రాజ్యభోగాలతో సర్వసుఖాలు విడిచి, తల్లిదగ్గరకు వచ్చి నన్ను ఆవిడకు అప్పగించబోయారు. కాని అంతకు ముందే నేను అరణ్యవాసానికి సిద్ధపడి ఉన్నాను. రామభద్రుడు లేనిదే స్వర్గమయినా నా కవసరం లేదు. మాకంటె ముందుగా మా మరిది లక్ష్మణుడు నారచీరలు ధరించి నిలబడ్డాడు.

అలా మేం ముగ్గురం వనవాసానికి వచ్చాం.

అడవిలో ఉండగా క్రూర రావణుడు నన్నపహరించాడు. ఇంక రెండుమాసాలు గడువుంది. ఈ రెండు నెలలూ గడిస్తే ఆ క్రూరుడు నన్ను సంహరిస్తాడు. వాడి చేతులలో చావకుండా నేనే ప్రాణాలు వదులుతున్నాను, అని జానకీదేవి కంట నీరు పెట్టుకుంటున్నది.

హనుమ: అమ్మా! నేను రామదూతను. నీ భర్త కుశలంగా ఉన్నారు. నీ ఉనికిని తెలుసుకొని యోగక్షేమాలు విచారించి రమ్మన్నారు. రామపత్నీ! అస్త్రశస్త్ర విదుడూ, వేదవేదాంగవేత్తా అయిన రామభద్రుడు నిరంతరం నిన్నే స్మరిస్తూ నీ క్షేమాన్ని కోరుతున్నాడు. లక్ష్మణస్వామి నీకు చేతులు జోడించి నమస్కరించాడు. వారు ఉభయులూ నీ జాడ తెలియక ఇలా బాధపడుతున్నారు.

జానకి: వానరా! నీ మాటలు నాకెంతో సంతోషం కలిగిస్తున్నాయి. రామలక్ష్మణులు కుశలంగా ఉన్నారన్న వార్తకంటె నాకేమీ అవసరం లేదు. ఎన్ని కష్టాలు వచ్చినా మనిషి బ్రతికి ఉంటే నూరేళ్ళకయినా క్లేశాలు వైదొలగి మంచిరోజులు వస్తాయి అన్న మాట నిజమే అనిపిస్తోంది.

కల్యాణీ బత గాథేయం
లౌకికీ ప్రతి భాతి మా।
ఏతి జీవంత మానందో
నరం వర్ష శతాదపి॥

ఆ విధంగా వారిరువురూ కొంతసేపు కుశల ప్రసంగాలు సాగించారు. అంతతో హనుమంతుడు జానకీదేవికి విశ్వాసం కలిగిందని రెండడుగులు ముందుకు వేశాడు. ఆయన అడుగు కదుపుతూంటే సీతాదేవికి తన ఎదుటనున్న వ్యక్తి కామరూపంతో వచ్చిన రావణుడనే అనుమానం కలిగింది.

ఎంత పొరపడ్డాను. ఈ దుర్మార్గుడికి మా కథ అంతా చెప్పేశాను, అనుకుంటూ నేలమీద కూలబడింది.

అది గ్రహించిన హనుమంతుడు రెండుచేతులూ జోడించాడు.

జానకీదేవి భారంగా నిట్టూర్చి: ఓరి మాయావీ! ఎందుకు ఈ ఎత్తులన్నీ! ఇంకా ఎందుకు నన్ను ఏడిపిస్తావు. నాడు మా ఆశ్రమానికి సన్యాసి వేషంలో వచ్చావు. ఇప్పుడు ఈ రూపంతో దిగావు. ఉపవాసాలతో కృశించి దీనంగా ఉన్న నన్ను ఇలా హింసించడం న్యాయం కాదు, అని రెండు క్షణాలు ఆగి నిశితంగా హనుమంతుని వయిపు చూసి....

నువ్వు నిజంగా రామదూతవే అయితే నీకు శ్రేయస్సులు కలుగుగాక!

వానరోత్తమా! నీ రూపమూ వినయమూ నా మనస్సుకు సంతోషాన్ని కలిగిస్తున్నాయి. నాకు నమ్మకం


Live the good life.

THE EQUITABLE

Financial Services

The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IRA New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE



FOR SPECIALIZED & PERSONAL CARE

FROM NEWBORNS TO TEENS

VIJAYA RADHAKRISHNA, M.D.,F.A.A.P.

(Over 15 Years of Experience)

OFFICE HOURS BY APPOINTMENT

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
(201) 390-7552

1034 Stelton Road
Piscataway
NJ 08854
(201) 981-1399

కలగడానికి రామచంద్రుని గుణగణాలు వివరించు.

ఇదంతా ఒక కలలా కనిపిస్తోంది. కాని ఇది కల కాదు. కలలో క్రోతిని చూడటం అశుభసూచన. కాని నా కంతా శుభంగానే కనిపిస్తోంది. ఇది మనసున షట్టిన భ్రాంతియా! లేక ఉన్మాదమా! వాతం ప్రకోపించినందు వల్ల వచ్చే వికారమా! లేక ఇదంతా ఎండమావియేనా!

ఏమీ కాదు. నా ఎదురుగా వానరుడు కనిపిస్తూనే ఉన్నాడు. నా కన్నులు బాగానే పనిచేస్తున్నాయి. అయితే ఒకటి కావచ్చు, రావణుడు కామరూపి కనుక ఈ వేషంతో వచ్చివుంటాడు, అని నిశ్చయించుకుని మౌనంగా తలవంచుకొని కూర్చుంది.

ఆవిడ మనస్సును గ్రహించిన హనుమంతుడు:

అమ్మా! రామచంద్రుడు ప్రభాకర సమ తేజస్వి, చంద్రునివలె మనోహరుడు, కుబేరునివలె నిఖిల భువనాలకూ అధిపతి కాదగ్గవాడు, విష్ణువువలె పరాక్రమ సంపన్నుడు, బృహస్పతివలె ఎప్పుడూ సత్యమే పలుకుతాడు. ఆయన మాటలాడుతూంటే యింకా వినాలనిపిస్తుంది. మన్మథుని వలె అందమయినవాడు. అకారణంగా కోపగించడు. అవసరమయిన చోట ప్రతీకారం చేసి తీరతాడు. మహారథికుడు. ఈ లోకాలన్నింటినీ తన భుజశక్తితో రక్షించగలవాడు.

మీరు పర్ణశాలలో ఉన్న రోజులలో ఈ మాయావి రావణుడు మాయలేడిని పంపి మోసగించి నిన్ను అపహరించిన దానికి తగిన ప్రాయశ్చిత్తం అనుభవించి తీరతాడు.

రామభద్రునికి ప్రాణమిత్రుడు వానరేశ్వరుడు అయిన సుగ్రీవుడు నీ క్షేమాన్ని కోరుతూ తమ కుశల వార్త తెలపమన్నాడు. వారందరూ నిత్యం నీ గురించే ఆలోచిస్తున్నారు. ఇందరు ఘోరాకారులయిన రాక్షస స్త్రీల మధ్య పడివుండి కూడా నీవు యింకా జీవించి ఉండడం మా అదృష్టం. త్వరలోనే రామలక్ష్మణులను, సుగ్రీవుని నువ్వు చూడగలవు. నేను సుగ్రీవుని మంత్రిని, నన్ను హనుమంతుడని పిలుస్తారు. మహాసాగరాన్ని లంఘించి లంకలో కాలుపెట్టి ఈ నగరం అంతా అన్వేషించాను. దుర్బుద్ధి అయిన ఈ లంకేశ్వరుని తలమీద కాలుపెట్టి నిన్ను చూడాలని ఉంది. ఇప్పటికయినా అనుమానం విడిచి నన్ను రామదూతగా గ్రహించి నిర్భయంగా ఉండు.

ఆ మాటలు విన్న జానకీదేవి వదనం ప్రశాంతమయింది. మధురమయిన వాక్కులతో: హనుమా! అసలు రామచంద్రునితో నీకు ఎలా సమాగమం కలిగింది! వానరులకు నరులకు స్నేహం ఏమిటి! రామలక్ష్మణుల ఆకార విశేషాలన్నీ వివరంగా చెప్పు.

హనుమ: అమ్మా! నా అదృష్టం వలన నీకు పూర్తిగా తెలిసిన విషయాలే నన్నడుగుతున్నావు. నేను చూసినంత వరకూ, గుర్తు ఉన్నంతవరకూ వివరిస్తాను.

రామభద్రుడు పద్మదళ విశాల నయనుడు, సర్వలోక మనోహరుడు, దయా హృదయుడు, ఓరిమిలో భూదేవితో సమానుడు, తేజస్సులో సూర్యుని వంటివాడు, ధీశక్తికి బృహస్పతి, కీర్తికి దేవేంద్రుడు.

నిఖిల ప్రాణికోటినీ రక్షిస్తూ తనవారి యోగక్షేమాలు కూడా చూసుకుంటాడు. తన ధర్మాన్ని యథావిధిగా పాటిస్తూ లోకధర్మాన్ని రక్షిస్తాడు. సనాతన ధర్మ మర్యాదలు విడువకుండా అన్ని వర్ణాలవారినీ నడిపిస్తాడు. బ్రహ్మచర్య నియమాన్ని విడిచిపెట్టడు. ఇహపరాలను కాపాడుకుంటూ సాధువులకూ, సజ్జనులకూ సాయపడతాడు. విద్వజ్జన సేవలో, ఆరాధనలో అప్రమత్తుడు. వినయ సంపన్నుడు, రాజనీతి విదురుడు, శత్రు సంతాపకుడు. యజుర్వేదాన్ని చక్కగా అధ్యయనం చేసినవాడు. ధనుర్వేదం ఆయనకు కరతలామలకం. వేదవేత్తలు కూడా రామచంద్రుని యందు గౌరవం చూపుతారు.

దీర్ఘమయిన బాహువులు కలవాడు. ఆయన కంఠం శంఖంలా వుంటుంది. కనులలో అరుణకాంతి గోచరిస్తుంది. మాట్లాడుతూంటే దుందుభిస్వానం వినిపిస్తుంది. విశాలమైన వక్షస్థలం కలవాడు. వక్షస్థలం మణికట్టు పిడికిలి దృఢంగా వుంటాయి. మాట, నడక, నాభి గంభీరంగా వుంటాయి. ఆయన నడుస్తూంటే సింహ, శార్దూల, గజ, వృషభ గమనాలు గోచరిస్తాయి.

దేశ కాల పాత్రాలు గ్రహించి ఆగ్రహ అనుగ్రహాలు ప్రదర్శిస్తాడు. అందరికీ ప్రీతి కలిగేటట్లే మాట్లాడుతాడు.

ఇక లక్ష్మణస్వామి, అన్నివిధాలా ఆయననే పోలివుంటాడు. వారిరువురూ నిన్ను వెదకుతూ వచ్చి మా ప్రభువుతో స్నేహం చేసుకున్నారు. అప్పటికి మా సుగ్రీవుడు అన్నగారిచేత రాజ్యబహిష్కృతుడై ఋష్యమూక పర్వతం మీద తల దాచుకున్నాడు. ఆ కొండ మీద వుండగా ఈ ధనుర్ధారులను చూచి మా ప్రభువు భయపడి విషయం తెలుసుకు రమ్మని నన్ను వారి దగ్గరకు పంపాడు. రూపలక్షణ సంపన్నులయిన వారిని చూస్తూనే నేను వినయంగా నమస్కరించి నా కథ అంతా చెప్పి, వారిని నా వీపుమీద ఎక్కించుకుని సుగ్రీవుని దగ్గరకు తీసుకు వెళ్ళాను.

ఇద్దరూ అన్ని విషయాలూ ముచ్చటించుకున్నారు. రావణుని దుర్మార్గాన్ని విని మా ప్రభువు చాలా బాధపడ్డాడు. రావణుడు ఎత్తుకుపోతూండగా చీర చెరగున కట్టి విడిచిన నగల మూట రాముని ముందుంచాం. ఆ ఆభరణాల మూటను తెచ్చినవాడిని నేనే. ఆ నగలను చూస్తూనే రామచంద్రుడు శోకంతో మూర్ఛపోయాడు. కొంతసేపటికి తెలివి వచ్చింది. నీ కోసం ఆయన హృదయం అగ్నిపర్వతంలా మండుతోంది. ఈవిరహ బాధలో ఆయన కృశించిపోతున్నాడు. భూకంపవేళ పర్వతంవలె కంపిస్తున్నాడు. వికసించిన పూలు నిండిన వనాలలో తిరుగుతున్నా, నదీ తీరాలలో వెన్నెల యేటి తిన్నెలపై విహరిస్తున్నా ఆయన మనస్సుకు శాంతి కలగడం లేదు.

త్వరలోనే రాముడు తన మిత్రులతో యిక్కడకు వచ్చి రాక్షస సంహారం చేసి, నీకు సంతోషం కలిగిస్తాడు.

సుగ్రీవునితో అగ్నిసాక్షిగా స్నేహం చేసుకుని అప్పటి వాగ్దానానుసారం వాలిని హతమార్చి మా ప్రభువుకు పట్టాభిషేకం జరిపించారు. అనంతరం మా ప్రభువు తన వానర భల్లూక సేనలను అన్వేషణకు పంపాడు, దశదిశలూ మావారు గాలిస్తున్నారు.

వాలి నందను డయిన అంగదుడు నాయకుడుగా మేమందరం దక్షిణ దిశగా వచ్చాం. ఆదిలో వింధ్య పర్వతం మీద ఎన్నో రోజులు గడిపాం. అప్పటికే సుగ్రీవుడు పెట్టిన గడువు దాటిపోయింది. నిన్ను చూడకుండా తిరిగి వెడితే మా కెవరికీ ప్రాణాలు దక్కవు. అక్కడకుపోయి శిక్షతో మరణించడంకంటె ఇక్కడే ప్రాణత్యాగం మంచిదని ఓ కొండ కొమ్ము మీది కెక్కాం. యువరాజు అంగదుడు ఎంతో బాధపడుతున్నాడు.

ఆ సమయానికి అక్కడి కొక పక్షి వచ్చింది. దాని పేరు సంపాతి. జటాయువు దాని సోదరుడట. మా మాటల ప్రస్తావనలో జటాయువు మరణవార్త వచ్చింది. అది వింటూనే సంపాతి ఎవడురా నా సోదరుని చంపినవాడు అని గర్జించాడు. రావణుని విషయం చెప్పి, వాడే జటాయువును చంపాడని మేము విశదం చేయగా ఆ పక్షి కొంతసేపు దుఃఖించి రావణుడు నిన్ను లంకలో ఉంచినట్లు చెప్పాడు.

మాకు కొంత ధైర్యం చిక్కింది. సముద్రతీరానికి వచ్చాం. శతయోజన విస్తీర్ణమయిన సాగరాన్ని దాటడం ఎలా అనే దుఃఖం మా వా రందరికీ కలిగింది. అందరికీ ధైర్యం కలిగించి నేను బయలుదేరాను. ఈ రాత్రి అంతా లంకానగరంలో భవనాలూ, సౌధాలూ అన్నీ వెతికాను. నా అదృష్టంవల్ల ఇక్కడ నిన్ను దర్శించగలిగాను. ఇదీ ఇంతవరకూ జరిగిన కథ. ఇంత చెప్పిన తరువాత అయినా నన్ను రామదూతగా నమ్మగలవా తల్లీ!

నేను తిరిగి వెళ్ళి నిన్ను చూసి వచ్చిన వార్త వినిపించగానే మావారందరూ సంతోష సాగర తరంగాలలో తేలియాడుతారు. ఇంతకూ నా కథ నీకు చెప్పలేదు.

మాల్యవంతం అనే పర్వతం పేరు విని ఉంటావు. దానిమీద మా తండ్రి కేసరి యథేచ్ఛగా విహరించేవాడు. ఆ రోజులలో సముద్ర తీరాన గోకర్ణక్షేత్రంలో శంబసాదనుడు అనే రాక్షసుడు సాధువులను హింసిస్తూ ఉండేవాడు. దేవతలూ, దేవఋషులూ కోరగా నా తండ్రి ఆ రాక్షసుడ్ని సంహరించాడు.

మా అమ్మ పేరు అంజనాదేవి. వాయుదేవుని అనుగ్రహం వల్ల ఆమె నన్ను కన్నది. ఇదీ నా చరిత్ర. ఇప్పటికయినా విశ్వసిస్తావా, అంటూంటే జానకీదేవి హృదయం సంతోషతరంగాలలో యీదులాడింది. ఆనందబాష్పాలతో హనుమంతుని వయిపే చూస్తున్నది.

(ఇంకావుంది)

మధ్యమావతీ రాగము - రూపక తాళము

పల్లవి ॥ అలక లల్లలాడగగని ఆ రాణ్ముని ఎంత పొంగెనో ॥అలక॥

అనుపల్లవి ॥ చెలువు మీరగను మారీచుని మదమణచే వేళ ॥అలక॥

చరణం ॥ ముని కనుసైగ తెలిసి శివ ధనువును విరిచే సమయ

మున త్యాగరాజ వినుతుని మోమున రంజిల్లు ॥అలక॥

రాముడు కారణజన్ముడు సీతాకల్యాణం నాటికి అతనిది "నూనూగు మీసాల నూత్నయవ్వనము". రాజకుమారుడు కాబట్టి గిరజాల జుట్టుంది. అది (అలకలు) మరింత కదిలి చూపరులకు మనోజ్ఞంగా ఉండడం సహజం. రాజఋషి (రాణ్ముని) అయిన విశ్వామిత్రుడు దశరథుణ్ణి ఒప్పించి రాక్షస సంహారం కోసం. ఆ తరువాత సీతను అతడికిచ్చి పెళ్ళి చేయడం కోసం తనతో తీసుకొని వెళ్ళాడు. ఆ అందాల రాముడు తనతో రావడమే ఎంతో అదృష్టంగా భావించాడు విశ్వామిత్రుడు.

క్షత్రియుడికి నైజలక్షణం వీరం. తాటకిని సంహరించినపుడు. మారీచుని వేయి ఆమడల దూరానికి విసిరేసినప్పుడు, విశ్వామిత్రుని ఆజ్ఞను అనుసరించి శివుని విల్లును ఎక్కుపెట్టడంలోను తన శౌర్య ప్రతాపాలను ఎంతో గొప్పగా ప్రదర్శించాడు రాముడు. ఆ సందర్భంలో అతడి ముంగురులు అల్లలాడాయి. "అటువంటి సమయంలో వాటి కదలికవలన వన్నె హెచ్చిన అతడి ముఖాన్ని చూడటానికి ఎంతో పుణ్యం చేసుకుని ఉండాలి. ఆ అదృష్టానికి విశ్వామిత్ర మహర్షి ఎంత పొంగిపోయి ఉంటాడో కదా! అని మురిసిపోతున్నాడు త్యాగరాజు.

కళ్ళకు కట్టినట్లున్న ఈ ఊహా చిత్రాన్ని ఊహించు కోగలిగినవాళ్ళు ఇంకా ఆనందించడం ఖాయం. - కొల్లూరి సత్యరామప్రసాద్.


# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో
రు. 300 గెలుపొందిన రచన



# ఎక్కడ వీడియో ఉన్నదో....

మల్లాది లక్ష్మి

అది బొంబాయి మహానగరం.

సాయంత్రం వేళ పార్కులో ఒంటరిగా కూర్చుని వున్న గోపిని పలుకరించాడు ప్రభాకర్.

''హలో గోపీ! ఇదేవిటి-కొత్త పెళ్లికొడుకువి ఇలా ఒంటరిగా కూర్చుని వున్నావ్? మీ ఆవిడ ఊళ్ళో లేదా? ఇది విరహ వేదనా?''

''ఊళ్ళోనే వుంది'' ముక్తసరిగా జవాబిచ్చాడు గోపి.

ఇంకా జోకులేయబోయి, గోపి మొహం చూసి ఆగిపోయాడు. సంగతేదో సీరియసే నని గ్రహించి ప్రశ్నలడిగి అసలు విషయం రాబట్టాడు.

''మా ఆవిడ ఎం.ఎస్‌సి. మాథ్స్ అని నీకు తెలుసు కదా. కాపురానికొచ్చిన రోజునుంచి ఉద్యోగ ప్రయత్నం చేస్తూనే వుంది. ఈ లోపల టైం వేస్ట్ దేనికని ట్యూషన్లు మొదలెట్టింది. నెలకు వెయ్యి పైనే సంపాదిస్తోంది'' చెప్పాడు గోపి.

''మంచిదేగా!''

''మంచిదే కాని, అక్కడే వచ్చింది చిక్కంతా. ఇంటి పనుల్లో కల్పించుకోదు. అమ్మతో, వదినతో అసలు మాట్లాడదు. టైంకు భోజనానికి రాదు. పని తెమలనివ్వదు. అమ్మ నచ్చచెప్పబోతే తలబిరుసుగా జవాబిచ్చిందట. అంతే, ఏముంది? ముగ్గురాడవాళ్ళూ మాటా మాటా అనుకున్నారు. అలా మొదలయిన గొడవ రోజురోజుకూ పెద్దదవుతోంది. నాకూ, అన్నయ్యకూ ఇంటికెళ్లాలంటేనే భయంగా వుంది. అసలు పెళ్ళెందుకు చేసుకున్నానా

## రచయిత్రి స్వపరిచయం



నెల్లూరులో పుట్టి, తిరుపతిలో ఎం.ఎ. (ఇంగ్లీషు లిట్) పట్టా పుచ్చుకొని, బాపట్లలో మెట్టి, ప్రస్తుతం బొంబాయిలో కాపురం చేసుకుంటున్న పచ్చటి తెలుగు ఆడబడుచును. ప్రింటులో నాపేరు చూసుకోవటమనేది ఈ మధ్యనే మొదలయింది. కనుక, పాఠకులందరూ, సహృదయంతో నా తప్పు లు మన్నించి, నన్ను ప్రోత్సహిస్తారని ఆశిస్తాను. ప్రోత్సహించమని ముకుళిత హస్తాలతో మనవి చేసుకుంటున్నాను.

—మల్లాది లక్ష్మి, బొంబాయి

అని విసుగ్గా వుంది'' దిగులుగా అన్నాడు.

గోపి భుజం తట్టాడు ప్రభాకర్. ''చీర్ అప్ బదర్! ఇలాటివన్నీ సీరియస్‌గా తీసుకోకూడదు. అన్నీ వాటంతటవే సర్దుకుంటాయిలే. ఈ పక్క వీథిలో మా పెదనాన్న కూతురు సరోజ వుంది. వాళ్ళింటికెళ్ళి ఓ పదినిముషాలు కూర్చుని ఇళ్ళకు బయలుదేరుదాం పద.''

గోపి మొహమాటపడుతుంటే బలవంతంగా లాక్కెళ్ళాడు ప్రభాకర్.

* * *

వీళ్లు వెళ్ళేసరికి సరోజ వాళ్ళ ఫ్లాట్ తాళం వేసి వుంది. ఎదుటి ఫ్లాట్ గంట కొట్టాడు ప్రభాకర్. తలుపు తెరుచుకుంది. ఆ గదిలోకి చూసిన గోపి వులిక్కిపడ్డాడు. ఆ గదిలో చిన్నా పెద్ద అంతా కలిపి దాదాపు పదిహేనుమంది ఆడవాళ్ళు కూర్చుని 'సింధుభైరవి' సినిమా వీడియోలో చూస్తున్నారు.

సరోజ బయటికొచ్చి వీళ్ళను తన ఫ్లాట్‌కు తీసుకొనిపోయింది.

కాసేపయ్యాక, ఇక వుండబట్టలేక మనసులో మాట బయటపెట్టేశాడు గోపి. ''ఆ ఇంట్లో అంతమంది ఆడవాళ్ళుండీ, ఇల్లు అంత నిశ్శబ్దంగా వుండటమనేది చాల ఆశ్చర్యంగా వుంది.''

నవ్వింది సరోజ. ''ఇందులో ఆశ్చర్యమేముంది? అది వీడియో మహిమ. సినిమా పిచ్చిలేని ఆడవాళ్ళు వుండరేమో. అందులోనూ ఈ ఊళ్ళో మన తెలుగు, అరవం సినిమాలు దొరకటమే కష్టం.''

ఆ మాటలు గోపి మనసులో ఆలోచనలు రేకెత్తించాయి.

''నీకూ వస్తున్నదిగా వీడియో! మీ మరిది అమెరికా నుంచి తెస్తున్నాడంటివే'' అడిగాడు ప్రభాకర్.

చప్పరించింది సరోజ. ''అంత అదృష్టం కూడానా! ఈసారి తేవద్దులే అని మా 'రిమోట్ కంట్రోల్'గారు రాసేశారట.''

గోపికి అర్థం కాలేదు.

వివరించాడు ప్రభాకర్. ''సరోజ వాళ్ళ అత్తగార్ని 'రిమోట్ కంట్రోల్' అంటుంది. ఆవిడ గుంటూరు నుంచి అందరి కొడుకుల్నీ కంట్రోల్ చేస్తూ వుంటారట.''

నవ్వొచ్చింది గోపికి.

''వీడియో పోతే పోయింది. మీ పాత టి.వి.ని కలర్ టి.వి.కి ఎక్స్ఛేంజ్ చేసుకోవడం ఏమయింది?''

నిట్టూర్చింది సరోజ. ''అదీ అంతే. షరా మామూలే. బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌గారు బ్రేకేశారు.''

అడక్కుండానే వివరించాడు ప్రభాకర్. ''వీళ్ళ మామగార్ని సరోజ బ్రేక్ ఇన్‌స్పెక్టర్ అంటుంది. వీళ్ళు ఏం చేయాలనుకున్నా ఆయన ఓసారి బ్రేక్ వేయకుండా వుండరట.''

ముందునవ్వొచ్చినా, తర్వాత బాధేసింది గోపికి. ఇలాటి చిన్న చిన్న చికాకులు అందరిళ్ళల్లోనూ వుండేవేనన్నమాట!

తనే అంది సరోజ. ''ఉగాది అయ్యాక మా అత్తగారు, మా మామగారు మా దగ్గరకొచ్చి ఓ మూడునెలలు వుండాలనుకుంటున్నారు. నేనసలు వీడియో అడిగిందే వీళ్ళకోసం. ఇక్కడ వాళ్ళకు భాష రాదు. తోచదు. వీడియో అయినా వుంటే కాస్త కాలక్షేపం అవుతుందనుకున్నాను. ఏదీ లేకపోతే ఏముంది? పొద్దస్తమానం ఇంట్లో కూర్చుని మాటల బాణాలు విసురుకోవడమే అవుతుంది. దాంతో వాళ్ళు ఓ నెలలోనే పెట్టే బేడా సర్దుతారు. దాని మూలంగా నాకు మావారితో గొడవ.''

గోపి మనసులోని ఆలోచనలు ఓ రూపం దిద్దుకున్నాయి. కాసేపయ్యాక స్నేహితులిద్దరూ బయలుదేరారు.

* * *

రెండు నెలలు గడిచిపోయాయి.

ఓ రోజు ప్రభాకర్ ఇంటికెళ్ళాడు గోపి.

కొంచెంసేపు కబుర్లు చెప్పాక అసలు సంగతి చెప్పాడు. ''ప్రభాకర్! అసలు నేనొచ్చింది నీకు కృతజ్ఞతలు చెప్పుకుందామని. ఆ రోజు నన్ను నీవు మీ కజిన్ సరోజ ఇంటికి తీసుకెళ్ళడం చాలా మంచిదయింది. ఆవిడ మాటలు విన్నాక నాకూ ఓ ఐడియా వచ్చింది. అన్నయ్యతో సంప్రదించి, మా ఆవిడకు తెలీకుండా అప్పుచేసి ఇంట్లో ఓ కలర్ టి.వి., వి.సి.పి. కొని పడేశాను. ఇప్పుడు ఇల్లు కాస్త ప్రశాంతంగా వుందనుకో. బహుశ ఇది తుఫాన్ ముందు వచ్చే నిశ్శబ్దం కావొచ్చు. ఏమయినా నేను ఆ తుఫాను, ప్రళయమూ వచ్చేలోపలే ఇల్లు కొనాలని ప్రయత్నిస్తున్నాను. ఇంకో ఆర్నెల్లు పట్టొచ్చు. ఈ ఆర్నెల్లూ ఇల్లు కాస్త ఈ మాత్రంగా వుంటే చాలు.''

''ఇంట్లో అసలు గొడవలే లేవా?'' ఆశ్చర్యంగా ఆరా తీశాడు ప్రభాకర్.

''దాదాపు లేనట్లే. ముగ్గురూ కలిసి సినిమాలు చూస్తున్నారు. మిగతా టైంలో కూడా ఆ సినిమా కబుర్లే. ఆ టేపుల ఖర్చు మా ఆవిడదే కనుక ఆవిడ పనిచేయడం లేదని మా అమ్మ నసపెట్టటం లేదు. పిల్లల చదువు పాడవుతోందని మాత్రం మా అన్నయ్య గోలపెడుతున్నాడనుకో. అది వేరే సంగతి. ఈ వీడియో ఫీవర్ వీళ్ళకిలా వుండగానే నేను బయటపడితే అందరికీ పరువు, మర్యాదగా వుంటుంది.''

వింటూఉండిపోయాడు ప్రభాకర్.

''ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యమున్నది'' రేడియోలోంచి అడ్వర్‌టైజ్‌మెంట్ ఇద్దరికీ వినిపించింది.

నవ్వుతూ అన్నాడు ప్రభాకర్. ''ఏ ఇంట వీడియో వున్నదో...''

''ఆ ఇంట సుఖశాంతులున్నవి'' తానూ హాయిగా నవ్వుతూ పూర్తిచేశాడు గోపి.

●

## రస సిద్ధి

